జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
మంత్లీ అడ్వర్టైజ్‌మెంట్స్
4x5. Rs. 13,000/- p.m.
8x10. Rs. 24,000/- p.m.
12x10. Rs. 36,000/- p.m.
5 లైన్ల క్లాసిఫైడ్ యాడ్ రూ.5000/- p.m.
Quarter Page (16x20) Ad (1st Page) Rs. 96,000/- p.m.
Contact : 8886022523, 9000621111, 9948725373

సంపుటి 16 సంచిక 103 విశాఖపట్నం బుధవారం 06 డిసెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## బాపట్ల సమీపంలో..

# తీరం దాటిన తుఫాన్

## ప్రకాశం, గుంటూరు, కృష్ణా జిల్లాలలో కుంభవృష్టి



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా సమీపంలో మైచాంగ్ తుపాను తీరాన్ని దాటింది. . దీని ప్రభావంతో బాపట్ల తీర ప్రాంతంలో భారీ ఈదురుగాలులతో వర్షం కురుస్తోంది. తీరం దాటడంతో సాయంత్రానికి వాయు గుండంగా బలహీన పడే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణశాఖ వెల్లడించింది. కాగా తీరం దాటిన అనంతరం తుపాన్ కేంద్రం నల్గొండ, ఖమ్మం వరంగల్ జిల్లాల మీదుగా వెళ్లనుందని అధికారులు తెలిపారు.. దీని ప్రభావంతో అటు ఏపిలోని ప్రకాశం,గుంటూరు, కృష్ణా, ఇటు తెలంగాణాలోని నల్గొండ, ఖమ్మం, వరంగల్ లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి.. అలాగే గంటలకు 60 నుంచి 65 కిలోమీటర్ల వేగంగా గాలులు వీస్తున్నాయి.. ఈ తుపాన్ ప్రభావం ఏపి, తెలంగాణలలో రెండు రోజుల పాటు వర్షాలు పడవచ్చని వాతావరణం శాఖ వెల్లడించింది.. తుపాన్ పూర్తిగా బలహీన పడేవరకూ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లాల కలెక్టర్లు కోరారు..

# యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు





అమరావతి : మిచౌంగ్ తుపాను నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. 8 జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. 5 జీఓల ద్వారా రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అత్యవసర సహాయక చర్యల కోసం రూ.11 కోట్లు విడుదల చేసింది. ఇళ్లు కూలినా, దెబ్బతిన్నా పరిహారం రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెంచింది.

**ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం**

మూడు రోజుల ముందు నుంచే జిల్లా కలెక్టర్లు, ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ వచ్చింది. సోమవారం సిఎం వైయస్ జగన్ జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి తుపాను వల్ల ఎక్కడా ఇబ్బందికర పరిస్థితి ఉండకూడదని ఆదేశించారు. అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు.

**5 జీఓలు, ఒక మెమో విడుదల చేసిన రెవెన్యూ శాఖ**

ఈ నేపథ్యంలో సహాయ, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి రెవెన్యూ శాఖ ఐదు జీఓలు, ఒక మెమో విడుదల చేసింది. సిఎం ఆదేశాలతో 10 జిల్లాల్లో తుపాను అత్యవసర సహాయక చర్యల కోసం ఆయా జిల్లాల కలెక్టర్లు రూ.11 కోట్లను అత్యవసరంగా డ్రా చేసుకునేందుకు అనుమతి ఇస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ జీఓ నంబరు 72 జారీ చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు రూ.2 కోట్లు, ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలకు రూ.కోటి చొప్పున వినియోగించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.


**ఈ నిధులు దేనికంటే..**

ఈ నిధులను వర్ష ప్రభావిత ప్రాంతాల నుంచి బాధితులను సహాయక శిబిరాలకు తరలించడం, ఆయా ప్రాంతాల్లో సురక్షితమైన తాగునీరు, ఆహారం, పాలు అందించడం తోపాటు వారికి అవసరమైన ఆరోగ్య శిబిరాలు, పారిశుధ్య నిర్వహణ, పశువులకు ఆహారం, కూలిపోయిన లేక దెబ్బ తిన్న ఇళ్లకు తక్షణ పరిహారం ఇచ్చేందుకు వినియోగించాలని ఆదేశించింది.

**సహాయక చర్యలు ముమ్మరం..**

తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్లకు పంపుతున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు. అత్యవసర సహాయక చర్యల కోసం నెల్లూరులో 4, బాపట్లలో 3, కృష్ణాలో 2, తిరుపతి, ప్రకాశం లో ఒక్కొక్క బృందం చొప్పున మొత్తం 5 ఎన్డీఆర్ఎఫ్, 6 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రంగం లోకి దిగాయని తెలిపారు.

## చంద్ర కక్ష్య నుంచి భూకక్ష్యలోకి ప్రొపల్షన్ మాడ్యూల్: ఇస్రో




న్యూఢిల్లీ : చంద్రయాన్ -3 ప్రొపల్షన్ మాడ్యూల్ కక్ష్యను విజయవంతంగా మార్చామని ఇస్రో మంగళవారం ప్రకటించింది. చంద్రుడి కక్ష్య లో ఉన్న మాడ్యూల్ ను భూకక్ష్యలోకి తీసుకొచ్చే అరుదైన ప్రయోగంలో విజయవంతమయ్యామని తెలిపింది. ఇందుకు గాను ఒక కక్ష్య పెంపు విన్యాసం, ఒక ట్రాన్స్-ఎర్త్ ఉత్తేజిత ప్రక్రియ వినియోగించినట్లు తెలిపింది. జియోస్టేషనరీ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జిటిఒ) నుండి చివరి చంద్ర ధ్రువ వృత్తాకార కక్ష్యకు ల్యాండర్ మాడ్యూల్‌ను మార్చడం మరియు ఉద్దేశించిన విధంగా విభజనను విజయవంతంగా సాధించడం ద్వారా ప్రొపల్షన్ మాడ్యూల్ (పిఎం) ప్రధాన లక్ష్యం నెరవేరిందని ఇస్రో వెల్లడించింది. విభజన తరువాత ఇస్రో పిఎం లోపల హాబిటబుల్ ప్లానెట్ ఎర్త్ (ఎస్‌హెచ్‌ఎపిఇ) పెలోడ్ స్పెక్ట్రోపోలారిమెట్రీని నిర్వహించిందని ప్రకటించింది. వాస్తవానికి ఎంపి మిషన్‌ను మూడు నెలల ఆపరేషన్ కోసం నిర్ణయించారు. ఒక నెల కంటే ఎక్కువ సమయం మాత్రమే పనిచేయడంతో 100 కిలోల ఇంధనం మిగిలిపోయిందని తెలిపింది. మిగులు ఇంధనాన్ని దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో చంద్రయాన్ మిషన్‌ల కోసం అదనపు డేటాను సేకరించేందుకు మరియు భవిష్యత్ నమూనా రిటర్న్ మిషన్‌ల కార్యాచరణను రూపొందించేందుకు దీనిని వినియోగించుకోవాలని నిర్ణయించినట్లు ఇస్రో ప్రకటించింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 లోని విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండ్ అయిన సంగతి తెలిసిందే.

## 'ఇండియా' సమావేశం వాయిదా




న్యూఢిల్లీ : ప్రతిపక్ష కూటమి ఇండియా సమావేశం వాయిదా పడినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, సమాజ్ వాదిపార్టీ (ఎస్‌పి) అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్‌లు ఈ సమావేశాన్ని దాటవేయాలని యోచిస్తున్నారన్న ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే సమావేశం వాయిదాపడినట్లు వార్తలు రావడం గమనార్హం. వారిరువురు ఈ సమావేశానికి తమ ప్రతినిధులను పంపనున్నట్లు తెలుస్తోంది. బుధవారం జరిగే ఇండియా కూటమి సమావేశానికి వెళ్లే ఆలోచనలో అఖిలేష్ యాదవ్ లేరని ఆ పార్టీ ప్రతినిధి రాజేంద్ర చౌదరీ తెలిపారు. దీంతో రేపు ఢిల్లీలో జరగాల్సిన కూటమి సమావేశం వాయిదా పడినట్లు తెలుస్తోంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కూటమి తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ సమావేశానికి పిలుపునిచ్చింది. డిసెంబర్ 6వ తేదీన ఢిల్లీలో సమావేశం జరగనున్నట్లు ప్రకటించింది. అయితే ఆ సమావేశం గురించి తనకు తెలియదని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తెలిపారు. మిచౌంగ్ ఎఫెక్ట్‌తో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో తాను సమావేశానికి హాజరుకాలేనని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ప్రకటించారు. సీట్ల ఒప్పందానికి కాంగ్రెస్ అంగీకరించినట్లైతే, మూడు రాష్ట్రాల్లోనూ విజయం సాధించి ఉండేదని మమతా బెనర్జీ, అఖిలేష్‌యాదవ్‌లు స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్‌లో సీట్ల పంపకంలో కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీల మధ్య వాగ్వివాదం నెలకొన్న సంగతి తెలిసిందే.

# తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి..

## 7న ప్రమాణస్వీకారం



హైదరాబాద్ : ఎట్టకేలకు తెలంగాణ రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రిని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డినే ఫైనల్ చేస్తూ అధికారికంగా ప్రకటిచింది. కాగా, తెలంగాణకు రేవంత్ రెడ్డి రెండో ముఖ్యమంత్రిగా నియామకం అయ్యారు. ఇటీవల వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మెజార్టీ లభించింది. ప్రభుత్వ ఏర్పాటుకు 60 సీట్లు కావాల్సి ఉండగా.. కాంగ్రెస్‌కు ప్రజలు 64 సీట్లు కట్టబెట్టారు. బీఆర్ఎస్‌కు 39 సీట్లు, బీజేపీకి 8, ఎమ్ఐఎమ్‌కు 7, సీపీఐకి 1 స్థానాల్లో అవకాశం ఇచ్చారు. తెలంగాణ డిప్యూటీ సీఎంలుగా భట్టి విక్రమార్క, సీతక్కను ఎంపిక చేశారు. మరోవైపు రేవంత్ రెడ్డి సీఎంగా.. డిసెంబర్ 7వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 7వ తేదీన గురువారం మంచి ముహూర్తం ఉండటంతో పార్టీ ఆ రోజునే ఫైనల్ చేసింది. మరోవైపు రేవంత్ రెడ్డితో పాటు ఎవరెవరు ప్రమాణ స్వీకారం చేస్తారనేది ఆసక్తిగా మారింది.


# అమరావతే ఏపీ రాజధాని

## స్పష్టం చేసిన కేంద్రం



విజయవాడ, డిసెంబర్ 5, :ఏపీ రాజధానిపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని 'అమరావతే' అని మరోసారి స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు రాజ్యసభలోఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర పట్టణాభివృద్ధి సహాయ మంత్రి కౌశల్ కుమార్ రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలకు మాస్టర్ ప్లాన్లు ఉన్నాయని, వీటిని కేంద్ర ప్రభుత్వం కూడా ఆమోదించినట్లు స్పష్టం చేశారు. అమరావతికి సైతం మాస్టర్ ప్లాన్ ఉందని, దీన్ని కూడా కేంద్రం ఆమోదించిందని పేర్కొన్నారు. త్రిపుర రాజధాని అగర్తలా, నాగాలాండ్ రాజధాని కోహిమాలకు మాత్రమే మాస్టర్ ప్లాన్లు లేవని తెలిపారు. దేశంలోని 39 శాతం రాష్ట్రాల రాజధానులకు మాస్టర్ ప్లాన్ లేదనేది నిజమా.? కాదా.? అని రాజ్యసభలో ఎంపీ జావెద్ అలీఖాన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ మేరకు సమాధానం ఇచ్చారు.మరోవైపు, ఏపీ ప్రభుత్వం విశాఖ నుంచే పాలన సాగించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ నుంచే విశాఖ కేంద్రంగా పాలన సాగిస్తామని సీఎం జగన్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మేరకు పలు ప్రభుత్వ విభాగాలు, అధికారుల కార్యాలయాలు కేటాయిస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ క్రమంలో రాజధాని తరలింపును అధికార యంత్రాంగం వేగవంతం చేసింది. దాదాపు 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాల ఏర్పాటుకు భవనాలు కేటాయిస్తూ, ఏపీ సర్కారు నవంబర్ 23న జీవో ఇచ్చింది. మంత్రులు, ఉన్నతాధికారులు, కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ, మొత్తం 2.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ క్రమంలో కేంద్రం అమరావతే ఏపీ రాజధాని అంటూ సష్టమైన ప్రకటన ఇవ్వడం చర్చనీయాంశమైంది.

దేశం అభివృద్ధి చెందడమంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు.ప్రతిపౌరుని నైతికాభివృద్ధే దేశాభివృద్ధి...
డా. బి. ఆర్. అంబేద్కర్



డా. బి. ఆర్. అంబేద్కర్
April 14, 1891 - 6th December, 1956
ఆల్ తెలుగు ప్రజా పార్టీ

# మిచౌంగ్ తుఫాను సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం

## వేల ఎకరాలలో దెబ్బతిన్న పంటలు

## రైతాంగాన్ని తక్షణమే ఆదు కోవాలి

## తుఫానుప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి

## పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు





పర్చూరు, డిసెంబర్ 05, ప్రజా పాలన : మిచౌంగ్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో, రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యల్లో ఘోరంగా విఫలమైందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం మార్టూరు, పర్చూరు మండలాల్లో పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, జిల్లాల్లో తుఫాను తీవ్రత తో వేలాది ఎకరాలు పంటలు నీట మునిగాయన్నారు. జిల్లా లో కొన్ని ప్రాంతాల్లో మిచౌంగ్ తుఫాన్ తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో, వరి, ప్రత్తి, మిరప, పొగాకు, మొక్కజొన్న పంట పొ లాలన్నీ, నీట మునిగి కోట్లాది రూపాయల పంట నష్టం వాటి ల్లిందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా, 80 వేల ఎకరాలలో పంటలు నీట మునిగాయన్నా రు.అన్నదాతల ఆశలపై తుఫా ను నీళ్లు చల్లిందన్నారు. తుఫా ను సహాయక చర్యల్లో,ప్రభుత్వ యంత్రాంగం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని, అసహనం వ్యక్తం చేశారు. తుఫాను ప్రభావంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్న వారిని ఆదుకోవడంలో,రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందన్నారు.మార్టూరు, పర్చూరు వాగులలో తూటికాడ , గుర్రపు డెక్క, పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో,వరద నీరు పోయే పరిస్థితి లేక, బ్రిడ్జి కానా లు మూసుకుపోయి, వరద వె ళ్ళే పరిస్థితి లేదన్నారు. మార్టూ రులో తెలుగు రైతు ఆధ్వర్యం లో, వాగులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, గుర్రం, తూటి కాడను తెలుగు రైతు ఆధ్వర్యం లో తొలగించారని ఆయన వివ రించారు. రెవిన్యూ, పోలీస్ యంత్రాంగం ఇలాంటి సమయా లలో ఉండాలని, కానీ ఎవరూ లేక పోవడం చాలా విచారకర మన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాధితులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు, ప్రభుత్వం సాధ్యమైనంత వేగం గా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్ట పోయిన రైతాంగాన్ని, యు ద్ధ ప్రాతిపదికన ఆదుకునేందు కు, త్వరగా పంట నష్టం వివరా లను నమోదు చేయాలన్నారు. తుఫాను నష్ట పరిహారం వేగం గా అందేలా చర్యలు చేపట్టా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే ఏలూరి...

తుఫాను ప్రభావంతో పంట పొలాలు నీట మునిగాయని, వాగులు, ఉధృతంగా ప్రవహిస్తున్నాయని,మార్టూరు, పర్చూ రు వాగు బ్రిడ్జి కానాలు తూటి కాడ, గుర్రపు డెక్కతో మూసు కుపోయాయని, జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా కు వివరించారు. ప్రభుత్వం చర్యలు తీసుకోక పో వడంతో, తెలుగు రైతు ఆధ్వ ర్యంలో, రైతులు స్వచ్ఛందంగా వాటిని తొలగిస్తున్నారని కలె క్టర్ కు తెలిపారు. వ్యర్థాలను తొలగించుకుంటే, వేలాది ఎకరాలలో వరద ప్రవహించే అవకాశం ఉందని, తక్షణమే ఆ దిశగా వాగుల వద్ద పరిస్థితిని సమీక్షించి చర్యలు చేపట్టాల న్నారు. తుఫాను ప్రభావిత ప్రాం తాలలో పేదలకు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

రైతాంగాన్ని ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని అధినేత చంద్రబాబుకు విజ్ఞప్తి

తుఫాను ప్రభావంతో నష్టపో యిన రైతాంగాన్ని ఆదుకుని, అండగా నిలిచేందుకు ప్రభు త్వంపై ఒత్తిడి తీసుకురావాల ని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూ రు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, తెలుగుదేశం పార్టీ జాతీ య అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును కోరారు.తుఫా ను ప్రభావిత ప్రాంతాలలో సహా యక చర్యలు చేపట్టి, ప్రజలకు అండగా నిలవాలని, అధినేత నేతలకు టెలి కాన్ఫరెన్స్ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడు తూ, బాపట్ల పార్లమెంట్ వ్యా ప్తంగా లక్షలాది ఎకరాల్లో, పంట నష్టం వాటిల్లిందని అధినేతకు వివరించారు.ప్రధానంగా మిర ప, వరి, పొగాకు మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లిందని అధినేతకు వివరించారు. ప ర్చూరు నియోజకవర్గ వ్యాప్తం గా 80వేల ఎకరాలలో పంటలు నీట మునిగిపోయాయని తెలి పారు.

# అధైర్య పడకండి.. అండగామేముంటాం



రైల్వే కోడూరు ప్రజాపాలన ప్రతినిధి ::అ న్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియో జకవర్గంలోని మీచోంగ్ తుఫాన్ కారణంగా పుల్లంపేట, ఓబులవారిపల్లి, కోడూరు నందు గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలు, గాలుల వల్ల దెబ్బ తిన్న అరటి,బొప్పాయ,మామిడి,చెట్లను, పరిశీలించి వెంటనే పంట నష్టంపై నివేదికను తయారు చేసి సంబంధించిన అధికారులకు, అందజేసి వీలైనంత త్వరగా నష్ట పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని లిఅన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరిష గారిని కోరిన ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి,అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజా రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాళ్ళ హేమన వర్మ,మార్కెట్ యార్డు చైర్మన్ సుబ్బరామరాజు, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,తహసిల్దార్ రామ్మోహన్,నరసింహ,పుల్లారెడ్డి, ఎంపీడీవో విజయరావు,రఘు,మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాయల చెరువు కట్టను పరిశీలించిన పులివర్తి నాని...

### రాయల చెరువు కట్టను పర్యాటక ప్రాంతంగా ప్రకటించి, అభివృద్ధి చేయాలి...నాని



రామచంద్రాపురం ప్రజాపాలన ప్రతినిధి ::మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాలలో చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పలు ప్రాంతాలలో పర్యటించారు. అందులో భాగంగా రామచంద్రపురం మండల నాయకులతో కలిసి రాయలచెరువు కట్టను సందర్శించారు. స్థానికులతో చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాయల చెరువు కట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే పరిసర ప్రాంత వాసుల వ్యాపార అభివృద్ధి చెందుతుందని నాని తెలిపారు. ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్‌ని దుశ్శాలవాతో సన్మానించిన నాయకులు

చౌడేపల్లి :ప్రజాపాలన ప్రతినిధి :చౌడేపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ బదిలీపై వెళుతున్న సందర్భంగా చౌడేపల్లి మండల్ వైఎస్ఆర్సిపి నాయకులు చౌడేపల్లి మండల పరిపాలన భవనం నందు చౌడేపల్లి మండల్ సబ్ ఇన్స్పెక్టర్ కి ఘనంగా దుశాలవలతో మండల నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గాజుల రామ్మూర్తి దృశ్య కళ అకాడమీ ఎక్స్ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి మండల కన్వీనర్ రుక్మిణి మ ఎక్స్ ఎంపీపీ రెడ్డి ప్రకాష్ చౌడేపల్లి సర్పంచ్ భరత్ వరుణ్ మైనారిటీ నాయకులు అల్తాఫ్ రాష్ట్ర కాపు నాడు అధ్యక్షులు చౌడేపల్లి మండల సర్పంచ్ల సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి అదేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# తుఫాను విపత్తులో సేవలందిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బృందం



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 5తుఫాన్ విపత్తుల్లోఇప్పటికే అనేక చోట్ల సిబ్బంది సేవలందిస్తున్నారుప్రజలు ఎవరూ ఆందోళన పడవలసిన పనిలేదు: జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్తుఫాను విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటాని జిల్లా పోలీస్ శాఖ సర్వ సన్నద్ధంగా వున్నదని, ఇప్పటికే అనేక చోట్ల సిబ్బంది సేవలందిస్తున్నారని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ జిల్లా ప్రజలకు సూచించారు. డిసెంబర్ 5న మంగళవారం జిల్లా కలెక్టర్ రంజిత్ భాష ఐఏఎస్ , ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ , చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు కరణం బలరాంలు బాపట్ల జిల్లాలోని వాడరేవు సముద్ర తీరాన్ని పరిశీలించి పోలీస్ అధికారులకు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు పలు సూచనలు తెలియజేసినారు. తుఫాన్ షెల్టర్లలో ఉంటున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న సమాచారం మేరకు బాపట్ల జిల్లాలో మైచాంగ్ తుఫాను ప్రభావంతో ఈరోజు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈదురు గాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా ఎటువంటి సమస్యలు వచ్చిన వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనుటకు జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఈదురు గాలులకు రోడ్ల మీద పడిన చెట్లును వెంటనే యుద్ధప్రాతిపదికన తొలగించడం జరుగుతుందన్నారు. లోతట్టు ప్రాంతాలలో వున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగిందన్నారు. చప్టాలు, రోడ్ల మీద నీరు ప్రవహించే ప్రదేశాల వద్ద పోలీస్ సిబ్బందిని నియమించి పికెట్లు వేసి ప్రాణాపాయం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎండి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ .దళాలతో అవసరమైన చోట్ల సేవలందిస్తున్నామని, ఇతర శాఖలోని అధికారులు సిబ్బందితో సమన్వయంతో ముందుకు వెళుతూ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తున్నామన్నారు. జిల్లాలోని సిబ్బంది అందరూ శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని, పోలీస్ సిబ్బంది సూచించే నిమ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితులలో పోలీస్ శాఖ తక్షణ సహాయం కొరకు జిల్లా ప్రజలు డయల్ 100, 112 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8333813228 లేదా స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# భారీ వర్షంలోనూ కొనసాగిన రోటరీ సేవా కార్యక్రమాలు

చీరాల, డిసెంబర్ 05, ప్రజా పాలన : రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల లో భాగంగా, తీవ్ర తుపాను కారణంగా యిబ్బంది పడుతు న్న,పేద ప్రజానీకం నివసించే ప్రాంతాలైన దండుబాట, చీరా ల వి.ఆర్.యస్.అండ్ వై.ఆ ర్.ఎన్.కాలేజ్ దగ్గర యానాది కాలనీ,చీరాల ఇంజనీరింగ్ కళా శాల పునరావాస కేంద్రంలో వు న్న పేదలకు, రోటరీ ప్రతినిధు లు భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా, ఆహారంను 600 మందికి అందజేశారు.కార్యక్ర మంలో రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీని వాసరావు, సెక్రటరీ చీరాల కృష్ణమూర్తి,ప్రముఖ సీనియర్ న్యాయ వాది బి.హేమంత్ కుమార్, అసిస్టెంట్ గవర్నర్ డి.వి.సురేష్, డా.బాబూరావు, మువ్వల వెంకట రమణారావు, నీరుకట్టు హరినారాయణ, రోట రీ సభ్యులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా, బాపట్ల, ప్రకాశం, ఎస్పీఎస్సార్ నెల్లూరు, తిరుపతి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 192 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, సోమవారం సాయంత్రం వరకు 7,361 మందిని తరలించామన్నారు. ప్రభావిత జిల్లాల్లోని 2.38 కోట్ల మందికి తుపాను హెచ్చరిక సందేశాలు (సెల్ ఫోన్‌కు) పంపినట్లు తెలిపారు.

**కృష్ణా జిల్లాలో 64 పునరావాస కేంద్రాలు**

కృష్ణా జిల్లాలో 64 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మచిలీపట్నం, అవనిగడ్డ ప్రాంతాలకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, గజ ఈతగాళ్ల బృందాలు చేరుకున్నాయి. జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ పి.జాషువా నేతృత్వంలో శిబిరాల్లో తాగునీరు, ఆహారంతో పాటు వైద్య సహాయం కోసం వైద్య సిబ్బంది, మరుగుదొడ్లను, వైర్‌లెస్ సెట్లను ఏర్పాటు చేశారు. 40 వేల టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. మరో 20 వేల టన్నుల ధాన్యాన్ని గోడౌన్‌కు తరలించారు. ఇంకో 10 వేల టన్నుల ధాన్యాన్ని ఆఫ్‌లైన్‌లో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాలువలో పూడిక తీయించిన ఎంపీటీసీ



రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : పోలి చెరువుకు వరద నీరు చేరవేసే ఊటుకూరు వద్ద గల ప్రధాన కాలువలో చెట్లు, చెత్తా-చెదారం అడ్డుపడటంతో విషయం తెలుసుకున్న ఊటుకూరు ఎంపీటీసీ నాగ చంద్రశేఖర్ రెడ్డి హుటాహుటిన కాలువ వద్దకు చేరుకొని జేసీబీ సాయంతో తూములో ఉన్న అడ్డు తొలగించారు. దీంతో ఎగువన పుల్లంగేరు నుంచి వస్తున్న వరద నీరు పోలి చెరువుకు ప్రశాంతంగా ప్రవహిస్తోంది. పోలి చెరువు నిండితే చెరువు కింద ఉన్న వందాలది ఎకరాలు సస్యశ్యామ్మలమౌతాయి. వెంటనే స్పందించి ఉదయమే చెరువుకు నీరు చేరకుండా అడ్డుపడిన వ్యర్థాలను, పూడికను తొలగించినందుకు రాజంపేట ప్రజలు శేఖర్ రెడ్డి కృషికి హర్షద్వానాలు చేశారు.

# క్రియాశీలక కార్యకర్తలే జనసేన పార్టీకి బలం. జనసేన పార్టీ బలోపేతానికి నిరంతర కృషి : అక్కల గాంధీ

ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండ గ్రామంలో మండల అధ్యక్షుడు పోలిశెట్టి తేజ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక కార్యకర్తల సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అక్కల రామ్మోహన్ (గాంధీ) గారు హాజరవటం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన సైనికులే జనసేన పార్టీకి ప్రధాన బలంగా పనిచేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ మరియు మండల స్థాయిలో జనసేన పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.



జన సైనికులు మరింత ఉత్సాహంగా ప్రజా సమస్యలపై పోరాడాలని గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కేతనకొండ జనసేన పార్టీ అధ్యక్షులు కొమ్మూరు వెంకటస్వామి, కొండపల్లి మున్సిపాలిటీ నాయకులు చెరుకుమల్లి సురేష్,నాగబాబు, ఎర్రంశెట్టి నాని, ప్రవీణ్, మండల కమిటీ సభ్యులు కొమ్మూరి హనుమంతరావు,అశోక్ కేతనకొండ టిడిపి నాయకులు మరియు గ్రామ నాయకులు బాల, పుల్లారావు,రమేష్ మరియు జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

# తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి: టిడిపి నేత గంటా నరహరి


రాజంపేట ప్రజాపాలన ప్రతినిధి : రాజంపేట నియోజకవర్గంలో మీచౌంగ్ తుఫాన్ వల్ల నియోజకవర్గంలోని రాజంపేట, వెంకటరాజంపేట, ఊటుకూరు, సిద్ధవటం, ఒంటిమిట్ట, సుండుపల్లె పలు గ్రామాలలో అరటి, బొప్పాయి పంటలు పండించిన రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోయారని టిడిపి నియోజకవర్గ నాయకుడు గంటా నరహరి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా నియోజకవర్గంలో విపరీతమైన గాలులు,వర్షాభావం వలన



చేతికి వచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వలన రైతులు నష్టపోయి అప్పులపాలు అవుతున్నారన్నారు. నష్టపోయిన రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, ఆర్థిక సహాయం అందించాలని ఆయన కోరారు. ప్రభుత్వం పంటబీమా పథకం ద్వారా రైతును పూర్తిగా ఆదుకోవాలని అన్నారు. రైతుకు ఎకరాకు అరటి సుమారు 50 వేల రూపాయల మేర ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే రైతుల దగ్గరికి వెళ్లి నష్టపోయిన ప్రతి ఒక్క రైతును గుర్తించి వారి పంట నష్ట వివరాలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు సరైన సమయంలో పంట నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన కోరారు.

# అధైర్య పడకండి.... అండగా ఉంటా..

### పునరావాస కేంద్రానికి వెళ్లి బాధితులను పరామర్శించిన పులివర్తి నాని



రామచంద్రాపురం ప్రజాపాలన ప్రతినిధి :గత మూడు రోజులుగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల నగర్ పంచాయితీలోని లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. సమాచారం అందుకున్న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ పులివర్తి నాని ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ప్రజలు ఎవ్వరూ అధైర్య పడవద్దని టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఘనంగా అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం



మైదుకూరు డిసెంబర్ 5 "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" పురస్కరించుకొని మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలోని మహాత్మా గాంధీ నిరాశ్రయుల వసతి గృహమునందు నియోజకవర్గ స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందిగత 25 సంవత్సరాల గా "హెల్త్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్" సొసైటీ స్థాపించి అనేక రకాల సమాజ హిత సేవా మరియు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న "పెరుగు కృష్ణ యాదవ్" ను ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పెరువు కృష్ణ యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సమాజ హిత సేవ మరియు సామాజిక కార్యక్రమాలు కలిసికట్టుగా, ఐక్యమత్యంతో పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, వెంకట శివ,వేములూరు మాల కొండయ్య ఆచారి, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, కిన్నెర ప్రసన్నకుమార్, పాపను రాజశేఖర్, సయ్యద్ యాసిన్ లు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి: మాజీ జెడ్పిటిసి బోసు బాబు



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 5: గోకవరం మండలంలో మీచాంగ్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ జెడ్పిటిసి పాలురు బోసు బాబు అన్నారు. మండలంలో సుమారు 15 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా పదివేల ఎకరాల్లో దుంప తోటలు సాగు చేయడం జరుగుతుంది అంతేకాకుండా సుమారు 1000 ఎకరాల్లో అరటి తోటలు కూడా సాగు చేయడం జరుగుతుంది. తుఫాన్ వల్ల సంభవించిన భారీ వర్షాలకు కళ్లల మీద ఉన్న వరి పంట పూర్తిగా తడిసి నాశనం అయింది. అంతేకాకుండా దుంప తోటలు పక్వానికి రావడంతో వర్షాల వల్ల భూమి లోపల ఉన్న దుంప తోటలో ఊటెక్కిపోయాయి. రైతన్నకి తీవ్ర నష్టం కలిగిస్తుందని బోసు బాబు తెలిపారు తుఫాను వల్ల వీచిన గాలివానకు అరటి తోటలో నేలకు ఓరిగాయి దీనివల్ల మండలంలో ఉన్న రైతాంగం పూర్తిగా నష్టపోలింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి తడిసిన వరి ధాన్యం నీ కొనుగోలు చేయాలని నేలకొరిగిన అరటి తోటలు మరియు ఊటెక్కిన దుంప తోట రైతులకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించాలని మాజీ జెడ్పిటిసి పాలురు బోసు బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## జోరు వానలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు స్పెషల్ డ్రైవ్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యాత్మక ప్రదేశాలలో అధికారులతో కలిసి మంగళవారం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కండ్రిక, రాజీవ్ నగర్, ఎల్బీఎస్ నగర్ సహా పలు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. స్థానికులతో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీనిచ్చారు. రోడ్లపై చేరిన వర్షపు నీరు వెంటనే పోయేవిధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఎయిర్ టెక్ మెషీన్ల సాయంతో నీటిని యుద్ధప్రాతిపదికన తోడించాలని ఆదేశించారు. అలాగే సైడ్ డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని.. చెత్త, సిల్ట్ కారణంగా ఎక్కడా నీరు నిలిచే పరిస్థితి ఉండకూడదన్నారు. వర్షానికి చలి తోడు కావడంతో ప్రజలు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని మల్లాది విష్ణు సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట డీఈ(ఇంజరింగ్) గురునాథం, నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఇస్మాయిల్, అలంపూర్ విజయ్, పసుపులేటి యేసు, మోదుగుల గణేష్, రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు క్షేమంగా విడుదల సందర్భంగా మొక్కులు చెల్లించుకున్న ఉంగరాల గణేష్



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 5: తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదలైన సందర్భంగా గోకవరం మండలం రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన ఉంగరాల గణేష్ అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామిని 450 మెట్ల మార్గం ద్వారా దర్శించుకుని తదుపరి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ని 1000 మెట్ల మార్గం ద్వారా కాలినాటక వెళ్ళి దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు అక్రమ కేసులతో కష్టకాలంలో ఉన్నప్పుడు ఆయనకు సంఘీభావంగా జగ్గంపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో ఎన్నో నిరసన కార్యక్రమాలు, దైవ కార్యక్రమాలు, పూజలు,హెూమాలు చేపట్టడం జరిగింది. కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ చంద్రబాబు క్షేమం కోరుతూ తొలి తిరుపతి పాదయాత్ర చేపట్టి దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూ ఆదేశానుసారం గోకవరం మండలంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. రంపయర్రంపాలెం గ్రామానికి చెందిన నియోజవర్గ ఐటీడీపీ ఛాంపియన్ ఉంగరాల గణేష్ ఆధ్వర్యంలో చంద్రబాబు క్షేమం కోరుతూ తంటికొండ,కోరుకొండ,గుమ్మల్లదొడ్డి, మల్లవరం, కణుపూరు,రంప ఎర్రంపాలెం, సీతపల్లి, తిరుమలాయపాలెం దేవస్థానములకు మెట్ల మార్గం ద్వారా కాలినటకన వెళ్లి గతంలో దర్శించుకోవడం జరిగింది. చంద్రబాబు నాయుడు విడుదలైన తర్వాత అన్నవరం, సింహాచలం, విజయవాడ,తిరుపతి దేవస్థానములకు కాలినడక మెట్లు మార్గం ద్వారా మొక్కుబడులు తీర్చుకుంటామని అప్పట్లో తెలియజేయడం జరిగింది. అందులో భాగంగా అన్నవరం, సింహాచలం మొక్కుబడులు తీరాయని, అతి త్వరలోనే మిగిలిన మొక్కుబడులు చెల్లించుకోవడం జరుగుతుందని తెదేపా శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నవనాసి గణపతి, యర్రా రాంబాబు, గుడిసే లక్ష్మీనారాయణ, నొట్ల చిన్నోడు పాల్గొనడం జరిగింది.

## తుఫాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం



నరసాపురం, డిసెంబరు 5 (ప్రజాపాలన ప్రతినిధి) :తుఫానుకు ముందు, తీరం దాటిన తరువాత తీసుకో వలసిన చర్యలపై ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీచేశారని పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ కమిషనరు కె.కన్నబాబు తెలిపారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టరు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని 12 గ్రామాలను తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని అన్నారు. మొగల్తూరు మండలంలోని పలు పునరావాస కేంద్రాలను పరిశీలించడం జరిగిందని ఇప్పటికే సహాయచర్యలు వేగంగా జరుగుతున్నాయని వీటిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారిని నియ మించడం జరిగిందని పశ్చిమగోదావరి జిల్లాకు తనను నియమించారని తెలిపారు. జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో 25 పునరావాస కేంద్రాలను సిద్ధంచేశామని 11 పునరావాస కేంద్రాలలో 1,220 కుటుంబాలు 5,113 మందిని తరలించడం జరిగింద%అఱ% 11 మంది గర్భిణీ స్త్రీలను ఆయా ప్రభుత్వ వైద్యశాలలకు తరలించామన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో మెడికల్ క్యాంపు ఉండేలా 14 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని పునరావాస కేంద్రాలలో తాగునీరు, భోజనం, అవసరమైన మందులు, తదితర మౌలిక సదుపాయాల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆచంట, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలాల్లోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు పరిస్థితులను అంచనావేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పలు సడలింపులు జారీ చేసిందని ఆఫ్లైన్ ద్వారా జీపీఎస్ లేకపోయినా తమ స్వంత వాహనాలు వినియోగించు కోవచ్చునని ఆయన తెలిపారు. పశువులు కూడా మరణించకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. ధాన్యం కుప్పల మీద ఉన్నవాటిని భద్రపరుచు కునుటకు టర్పాలిన్లు సప్లై చేశామన్నారు. తేమ శాతం తో సంబంధం లేకుండా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి తమకు నచ్చిన రైసు మిల్లులకు తరలించు కోవచ్చునని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. తుఫాన్ తీరం దాటిన అనంతరం వరి, హార్టికల్చరు, తదితర వాటికి నష్టం అంచనాలు వేసి ప్రభుత్వ పరంగా సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి కె కన్నబాబు తెలిపారు.

## బాపట్ల బాద్ షా... వేగేశన నరేంద్ర వర్మ

**బాపట్ల ను బాగు చేసేందుకు రానున్న బాద్ షా**

**ప్రజల గుండెల్లో కొలువైన ప్రజా ప్రతినిధి నరేంద్ర వర్మ**

**ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఏక పక్షమే**


**వైసీపీ నుండి టిడిపిలోకి పెరుగుతున్న వలసలు**

**ప్రజా సమస్యల పరిష్కారాని కి అలుపెరుగని నరేంద్ర వర్మ పోరాటం**


**తెలుగుదేశం పార్టీ కార్యక్రమా లకు విశేష స్పందన**

**బాబు షూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమాలకు స్పందన**

**మంగళ హారతులు పడుతు న్న మహిళలు**



బాపట్ల, డిసెంబర్ 02, ప్రజా పాలన : ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఏకపక్షంగా బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచే ఏకైక వ్యక్తి..,కాదు మహా శక్తి.., బాపట్ల బాద్ షా వేగేశన నరేంద్ర వర్మ అని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఇటీవల అధికార పార్టీ అయిన వైసీపీ నుండి టీడీపీ లోకి వలస లు దీనికి నిదర్శమని వారు అంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పరితపించే ప్రజా ప్రతినిధిగా, అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మ రో పక్క అదే అంకితభావంతో పార్టీ కార్యక్రమాలను విజయ వంతం చేస్తూ, ప్రజల గుండెల్లో నరేంద్ర వర్మ కొలువయ్యారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి నరేంద్ర వర్మ నిరంతరం చేస్తున్న పోరాటం అభినందనీయమని, మహిళలు జేజేలు పలుకుతు న్నారు. జనసేన పార్టీ నేతలతో కలిసి, బాబు షూరిటీ,భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వ హిస్తున్న నరేంద్రవర్మ కు, మంగ ళ హారతులు పడుతూ, దిష్టి తీ స్తూ, మహిళలు ఘన స్వాగతం పలుకుతుండటం విశేషం. బాపట్ల నియోజకవర్గం బాగు కొరకు, ప్రజల బాధలు తీర్చేం దుకు, బాపట్ల బాద్ షా నరేంద్ర వర్మ అత్యధిక మెజార్టీతో ఎమ్మె ల్యేగా గెలిచేది ఖాయమని, కేవ లం ఎన్నికలు రావడం మాత్ర మే ఆలస్యం అని, రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నా రు. బాపట్ల కు వెలుగును ఇచ్చే వేగుచుక్క వేగేశన నరేంద్ర వర్మ, ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే రోజు ఎప్పుడా అని, బాప ట్ల నియోజకవర్గ ప్రజలు ఎదు రుచూస్తున్నారు.

## మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీఓ పి సాయిబాబు



నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధితీవ్రమైన మీచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని ఆర్డీఓ సాయిబాబు తెలిపారురెవి న్యూ డివిజన్ పరిధిలో గల అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామన్నారు.

## మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసిల్దార్ నరసింహారావు



నందిగామ డిసెంబర్ 5 ప్రజాపాలన ప్రతినిధి తీవ్రమైన మీచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలందరూ అప్రమ త్తంగా ఉండాలని పశువులను పొలాల్లో వదలకూడ దని లోతట్టు ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉం డా లని తహసిల్దార్ నరసింహారావు అన్నారు. మండలం లో మరియు నదీతీర ప్రాంతాలలో రెవిన్యూ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటుచేసి, మీ సహాయార్థం ఎల్ల వేళలా అందుబాటులో ఉంటామనిఆయన తెలిపారు. ఎవరికైనా సహాయం కావాలంటే నా ఫోన్ నెంబర్ కు నేరుగా ఫోన్ చేయగలరని తెలిపారు9849903994.

## లోకేష్ పాదయాత్ర కు సంఘీభావం తెలిపిన గుండా శివప్రసాద్



గోకవరం ప్రజా పాలన డిసెంబర్ 5 ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కొనసాగుతున్న యువగళం పాద యాత్రలో గోకవరం మండల తెలుగుయువత అధ్యక్షులు గుండా శివప్రసాద్, నారా లోకేష్ ను కలిసి సంఘీభావం తెలుపుతూ లోకేష్ తో పాటు అడుగులో.. అడుగేస్తూ కొంత దూరం పాదయాత్ర సాగించారు. ఈ సందర్భంగా గూండా శివప్రసాద్ మాట్లాడుతూ.. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు. జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలవడం జరిగిందని, రాష్ట్రంలో యువత అంతా లోకేష్ వెంటే ఉన్నారని తెలిపారు. వైసిపి అరాచక పాలనను అంత మొందించడానికి లోకేష్ చేస్తున్న కృషి మరుపు రానిధని కొనియాడారు.నారా లోకేష్ కొనసాగిస్తున్న యువగళం పాద యాత్రకు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూస్తుంటే,వైసిపి ప్రభుత్వానికి వెన్నులో చలి పుట్టిస్తుందని శివప్రసాద్ అన్నారు.

## పెండింగ్ ఓటర్ జాబితా పూర్తి చేయండి: ఓటర్ నమోదు అధికారి హరిత ఐఏఎస్

తిరుపతి : ఇప్పటి వరకు వున్న పెండింగ్ ఓటర్ జాబితాను పూర్తి చేసి ఓటర్ లిస్ట్ తుది జాబితా సిద్దం చేసేందుకు ఓటర్ నమోదు బూత్ లెవల్ ఆఫిసర్లు పని చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ అన్నారు. తిరుపతి తుడా రోడ్డులోని నగరపాలక సంస్థ కచ్చాపి ఆడిటోరియంలో మంగళవారం తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు బూత్ లెవల్ ఆఫిసర్లు, సూపర్ వైజర్లు, అదనపు సూపర్ వైజర్లతో తిరుపతి ఓటింగ్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ మాట్లాడుతూ బిల్వోల దగ్గర ఎలాంటి పెండింగులు వుండరాదని, బిల్వోల దగ్గర వున్న ఫారమ్ 6,7,8 క్లైమ్స్ మొత్తం మీ పరిధిలో విచారించి, పూర్తి వివరాలతో కార్యాలయానికి అందించాలన్నారు. కొత్తగా నమోదు అయిన ఓటర్ల యొక్క వివరాలు అన్ని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు వున్నాయా అని మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. మృతి చెందిన వారి ఓట్లను తొలగించడంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ, మృతుల కుటింబికుల నుండి డెత్ సర్టిఫికెట్ తీసుకోవడం చేయాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చిన పిర్యాధులపై క్షుణ్ణంగా పరిశీలన చేసి రిపోర్టులను సిద్దం చేయాలన్నారు. నిరాశ్రయుల రాత్రి బస కేంధ్రంలో గతంలో ఓటర్లుగా నమోదు చేసుకున్న వారు, ఇంకనూ అక్కడే వున్నారా లేరా అని పరిశీలించాలని, లిస్టులో పేరు వుండి అక్కడ లేకుండా వున్నవారిని గుర్తించి, లిస్ట్ ను తొలగించేందుకు ఫారమ్ 7 ను ధరఖాస్తు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పని చేస్తూ, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల లిస్టు పొరబాట్లు లేకుండా తయారు చేయాలని తిరుపతి నియోజకవర్గం ఓటర్ నమోదు అధికారి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్ సూచించారు. ఈ సమావేశంలో ఓటర్ నమోదు అదనపు అధికారులు తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, డిప్యూటీ తాసిల్ధార్ జీవన్, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 06, డిసెంబరు 2023

# స్మార్ట్‌ఫోన్ వరమా, శాపమా!

కరోనా కల్లోలంలో విశ్వమానవాళి జీవన శైలిలో పలు అనివార్య మార్పులు చోటు చేసుకున్నాయి. లాక్‌డౌన్లు, క్వారంటైన్లు, భౌతిక దూరాలు, పరిశుభ్రత పాఠాలు, ఆన్‌లైన్ విద్యా బోధనలు, వర్క్‌ఫ్రమ్ హెూం, ఆన్‌లైన్ జూమ్ సమావేశాలు మానవ జీవితంలో ప్రవేశించాయి. విద్యాలయాల మూసివేత, ఆన్‌లైన్ చదువులతో విద్యార్థి లోకం చేతికి సెల్‌ఫోన్ తనంత తానే వచ్చి పడింది. స్మార్ట్‌ఫోన్ అలవాటు కూడా లేని యువత అరచేతిలో వైకుంఠం వెలసింది. చరవాణి చమత్కారాలకు (మిత్రులతో ఛాటింగ్, వీడియోలు, గేమ్స్, సామాజిక మాధ్యమాలు లాంటివి) పిల్లల నుండి పెద్దల వరకు అన్ని వర్గాల ప్రజలు అబ్బురపడడం, మొబైల్ అలవాటుకు బానిసలు కావడం మనకు తెలియకుండానే జరిగిపోయింది. ముఖ్యంగా పాఠశాల విద్యార్థుల చేతికి స్మార్ట్‌ఫోన్ చేరడంతో ఆ చిన్నారులకు ఫోన్ వినియోగం దురలవాటుగా కూడా మారిందని తల్లిదండ్రులు ఆందోళనపడే వరకు పరిస్థితులు దిగజారడం ప్రమాద హెచ్చరికగా గుర్తించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారత యువతలో మొబైల్ అలవాటు పట్ల దేశ వ్యాప్తంగా సర్వే నిర్వహించిన 'లోకల్ సర్కిల్స్' స్వచ్ఛంద సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక పలు ఆసక్తికర విషయాలను వెల్లడించింది. పట్టణ ప్రాంత పిల్లలు, కౌమార దశ యువత (917 ఏండ్ల లోపు) లో దాదాపు 40% మంది స్మార్ట్‌ఫోన్ వినియోగాలకు బానిసలుగా మారారని తల్లిదండ్రులు వెల్లడిస్తున్నారు. 9 -13 ఏండ్ల పిల్లలు ప్రతి రోజు అధిక సమయం స్మార్ట్‌ఫోన్ వాడుతున్నట్లు 55 % పట్టణ తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. 13-17 ఏండ్ల లోపు యువత సమయం దొరికిన ప్రతి క్షణం ఫోన్‌లో దూరుతున్నట్లు 71% పేరెంట్స్ భయపడుతూ విచారం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు(13-17 ఏండ్ల) రోజుకు 3 గంటలకు పైగా స్మార్ట్ ఫోన్లను వినియోగిస్తున్నారని 62% పేరెంట్స్ అంటున్నారు. 09- 13 ఏండ్ల పిల్లలు రోజుకు 3 గంటలకు పైగా ఫోన్లను వాడుతున్నట్లు 49 శాతం తల్లిదండ్రులు తెలుపుతున్నారు. పిల్లల్లో స్మార్ట్‌ఫోన్లను 35%, టాబ్స్‌ను 31% వాడుతున్నట్లు తేలింది. కోవిడ్- 19 కాలంలో నిర్వహించిన ఆన్‌లైన్ బోధనలతో ప్రారంభమైన స్మార్ట్‌ఫోన్ వినియోగం నేడు దురలవాటుగా మారిందని వివరిస్తున్నారు. స్మార్ట్‌ఫోన్ నీలి తెరల్లో మునిగిన యువత తమ లక్ష్యాలను, విద్యను మరిచి దారి తప్పే పరిస్థితులు దాపురించాయి. 9 ఏండ్ల చిన్నారులు కూడా సామాజిక మాధ్యమాల్లో దూరడం పరిస్థితుల తీవ్రతను తెలియజేస్తున్నది. అధిక సమయం ఫోన్ వినియోగాలతో యువతలో నిద్ర లేమి, చికాకు, ఒత్తిడి, నిరాశ, ఆందోళన, ఆత్మవిశ్వాస లోపం, ఏకాగ్రత సడలడం లాంటి పలు శారీరక, మానసిక అనారోగ్యాలు కలుగుతున్నాయి. సోషల్ మీడియా అకౌంట్ ఓపెన్ చేయడానికి కనీస వయసు 13 ఏండ్లు ఉంటున్నదని, దీనిని కనీసం 16 ఏండ్లకు పెంచాలని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు. యువకులు, పెద్దలు రోజుకు 150 సార్ల వరకు ఫోన్లను ఓపెన్ చేస్తున్నారని, రానున్న రోజుల్లో సోషల్ మీడియా అడిక్షన్ (సామాజిక మాధ్యమ దురలవాటు) సంక్షోభం రావచ్చని తెలుపుతున్నారు. యూ ట్యూబ్, వాట్సప్, ఫేస్ బుక్, ట్విట్టర్, స్నాప్ షాట్, ఇన్‌స్టాగ్రామ్, డిస్కార్డ్ లాంటి పదాలు పిల్లల నోట్లో ఊత పదాలుగా నానడం వింటున్నాం. సామాజిక మాధ్యమాల వినియోగానికి కనీస వయస్సును 13 నుంచి 15 ఏండ్ల వరకు పెంచడానికి ప్రభుత్వాలు నిబంధనలు తేవాలని 82% తల్లిదండ్రులు కోరుతున్నారు. 13-17 ఏండ్ల యువత ఫోన్ దురవాటుకు లోనైనారని 80 %, 09- 13 ఏండ్ల లోపు పిల్లలు 87 శాతం స్మార్ట్ ఫోన్ దురలవాట్లకు లోనవుతున్నారని తల్లిదం డ్రులు అభిప్రాయపడుతున్నారు. ఫోన్ దురలవాటుకు కారణాలుగా ఇంట్లో ఒకటి కన్న ఎక్కువ ఫోన్లు ఉండడంతో పాటు ట్యాబ్‌ల సులభ అందుబాటు, సహచరుల ప్రభావం, ఆన్ పాఠాల కొనసాగింపు, తల్లిదండ్రులు కూడా ఫోన్ దురలవాట్లకు గురికావడం లాంటివి గుర్తించబడ్డాయి. దేశ వ్యాప్తంగా 287 జిల్లాల్లో 65,000 మంది పౌరులను (67 శాతం పురుషులు, 33 శాతం మహిళలు) అభిప్రాయాలను సర్వేలో పొందుపరిచారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో 51 శాతం మెట్రో నగరాల పౌరులు, 37 శాతం 2- టైయర్ జిల్లాలు, 12 శాతం 3- టైయర్ జిల్లాలు తీసుకోవడం జరిగింది. నేటి స్మార్ట్‌ఫోన్ భూమిని కుగ్రామంగా మార్చి దూరాలను చెరిపేసింది. ఇంటర్‌నెట్ విప్లవం డిజిటల్ వెలుగులను చిమ్ముతోంది. గూగుల్ ఒడి సమస్త జ్ఞాన బాంఢాగారంగా మారిపోయింది. విజ్ఞాన వినోదాల రుచులతో పాటు అభ్యంతరకర, అశ్లీల వీడియోలు/ ఫోటోలు అడిగిందే తడవుగా చక్కర్లు కొడుతున్నాయి. నేటి స్మార్ట్‌ఫోన్ ఉపకరణం మనిషికి వరంగానే కాకుండా శాపంగా కూడా మారుతున్నది. ముఖ్యంగా నేటి చిన్నారులు ఫోన్/ ట్యాబ్ దుర్వినియోగంతో శారీరక మానసిక రుగ్మతలతో బతుకులను విచ్ఛిన్నం చేసుకునే దుస్థితి దాపురించింది. పిల్లలకు ఫోన్ వాడకాన్ని క్రమబద్ధం చేయడం, క్రమశిక్షణను నేర్పడమనే గురుతర బాధ్యత తల్లిదండ్రుల మీదనే అధికంగా ఉంటుందని నమ్మాలి. స్మార్ట్ ఫోన్‌ను స్మార్ట్ అవసరాలకు మాత్రమే వాడే దిశలో నేటి చిన్నారులకు నచ్చజెప్పాలి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

## ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత..

# భారతరత్న, డా.బి.ఆర్.అంబేద్కర్

"మహాత్ములు పుట్టుతున్నారు గిట్టుతున్నారు కానీ అస్పృశ్యులు అస్పృశ్యులు గానే మిగిలిపోతున్నారు" ప్రకృతి ధర్మానికి వికృత రూపమే మనుధర్మం, సనాతనధర్మం, నాలుగు పాదాలపై నడుస్తూ నాలుగు దిక్కులను శాసిస్తోంది. చాతుర్వర్ణాకృతే కులాల విభజనగామార్చి, ఆయాకులాలకు వృత్తులను అంటగట్టి, బానిసల భారతాన్ని సృష్టించి, అస్పృశ్యావతారానికి గుడులు కట్టింది, ఇక్కడ పురుడుపోసుకున్న అమానవీయ వ్యవస్థ ప్రపంచ దేశాలకు వలస వెళ్లి అక్కడ కూడా సుస్థిరంగా నివాసముంటోంది. అలాంటి సామాజిక పరిస్థితులు సాంఘిక దురాచారాల నడమ ఓ అంటరాని మహార్ కులంలో జన్మించిన అసాధారణ మేధో సంపన్నుడు, కులరహిత భారతాన్ని కోరుకున్న భీమ్రావు రాంజీ అంబేద్కర్! వీరికన్నా ముందు ఎందరో సంఘసంస్కర్తలు జన్మించారు, వారందరి స్ఫూర్తి మార్గంలో తనను తాను తీర్చిదిద్దుకొని ఆధునిక భారత రాజ్యాంగ కర్తగా ఎదగడం ఎంతో గర్వించదగ్గ విషయం. అమానవీయ మానవ ధర్మాలను రూపుమాపుటకై ఎందరో మహాత్ములు జన్మించారు ఈ పుణ్యభూమిలో, బ్రిటిష్ వారి ఏలుబడిలోనే ఎన్నో సంస్కరణల కోసం పోరాటాలు జరిగి, ఫలితాలు సాధించారు, భారత రాజ్యాంగం అవతరించాక మరెన్నో చట్టాలు రూపు దిద్దుకున్నాయి. స్వేచ్ఛ, సమానత్వం,సౌభ్రాతృత్వం స్ఫూర్తిగా. డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా అంబావాడే గ్రామంలో రాంజీ సక్పాల్, భీమాభాయ్ దంపతులకు 14వ సంతానంగా జన్మించాడు. రమాబాయి తో వివాహం జరిగింది. పేదరికంలో పుట్టి, కష్టాలు, వివక్షతల నడుమ పెరిగినా, బడిబయట నుండి బాల్యదశ మొదలెట్టినా, దేశ విదేశాల్లో చదివి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అతిపెద్ద ప్రజాస్వామిక లిఖిత రాజ్యాంగకర్తగా ఎదిగాడు. తన జీవితమంతా త్యాగాలతో, లక్ష్యసాధన కోసమె పరితపించాడు. డా. అంబేద్కర్ తన జీవితకాలంలో నిమ్నజాతీయుల కోసం, విభిన్న వర్గాల సంక్షేమంకోసం రూపొందించిన చట్టాలు, దేశానికి చేసిన సేవల గురించి కొంత తెలిపే ప్రయత్నం :

గౌతమ బుద్ధునితో మొదలైన బహుజనహిత, సమతా సందేశం,వారిస్ఫూర్తి, సంత్ రవిదాస్, కబీర్ భక్తి ఉద్యమ ప్రక్షాళన, సాహూమహారాజ్, జ్యోతిబాపూలే, పెరియార్, వంటి ఎందరో చేసిన సామాజిక ఉద్యమాల కొనసాగింపుగా సరికొత్త ఆధునిక భారత నిర్మాణం వరకు డాక్టర్ అంబేద్కర్ తనవంతుగా ఎంతో శ్రమించి ఎన్నో సాధించారు.

మన దేశాన్ని బ్రిటిష్ వారు పాలిస్తున్న రోజుల్లోనే వారితో ఒప్పించి అమానవీయ చట్టాలను నిషేధించి సరికొత్త మానవ హక్కుల రక్షణ కోసం అనేక చట్టాలను రూపొందించడం జరిగింది: వాటిలో ముఖ్యమైనవి :

1) సామాజిక భద్రత : ఇందులో ఏ) సాంఘిక భీమా, బి)సాంఘిక సహాయం

ఏ)సాంఘిక బీమా ప్రమాదాలకు గురై పని చేయలేని కార్మికులకు సాంఘిక భీమా ఉపయోగపడుతుంది, కార్మికులు, యాజమాన్యం ప్రభుత్వం ఏర్పరిచే నిధి ద్వారా చట్టపరంగా ఏర్పాటు చేసే 'సోషల్ ఇన్సూరెన్స్" ద్వారా వీరిని ఆదుకోవటం

2) )సాంఘిక సహాయం: ఇందులో బాధ్యతలన్నీ ప్రభుత్వమే చట్టపరంగా తీసుకొని అమలు చేస్తుంది.

-అనారోగ్య సమయాల్లో వైద్య సదుపాయాలు, - పనికి హాజరు కాలేని సమయాల్లో క్యాష్ అలవెన్స్,

- ప్రసవానికి ముందు తర్వాత మహిళా కార్మికులకు వైద్య సహాయంతో పాటు క్యాష్ అలవెన్స్ ఇవ్వటం, - పనిచేయలేకపోయిన సమయాల్లో నష్టపరిహారం - వృద్ధాప్యంలో పెన్షన్స్ సౌకర్యం, -కార్మికులు మృతి చెందినప్పుడు భార్యకు, ఆధారపడిన వారికి క్యాష్ అందించడం

దేశంలో అనేకమంది కార్మికులు, ఉద్యోగులు అనుభవిస్తున్నసౌకర్యాలకు ఆధ్యుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్.

ఇంగ్లాండ్లో పెట్టుబడిదారీ వ్యాపారం ప్రపంచవ్యాప్తంగా ఆధిపత్యం సాధించే లక్ష్యంతో పెట్టుబడి దారీవర్గంగా ఉద్భవించింది. ఉపాధి కోసం పరిశ్రమల మీద ఆధారపడిన ఉత్పత్తి వర్గాలు కూడా 'కార్మిక వర్గం'గా ఏర్పడ్డాయి. అయితే భారతీయ సమాజంలో కార్మికులంతా భిన్నకుల మత విభజనలకు చెందినవారు, వీరి మధ్య ఐక్యత అనేది లేదు రాదు అని నిస్సందేహంగా చెప్పవచ్చు. వామపక్షాలు వీరందరినీ వర్గం పేరిట కార్మిక వర్గంగా మార్చింది. ఇక్కడ ఎవరి వృత్తి, కులం వారిదే, ఎవరి ఆధిపత్యం కూడా, ఇక నాయకత్వం సరేసరి. ఇలాంటి భారతీయ కార్మికులందరి కోసం చట్టాలు: -1926లో ఇండియన్ లేబర్ యాక్ట్ వచ్చింది, 1928లో కామ్పెన్సేషన్ ఆక్ట్, - 1936లో పేమెంట్ ఆఫ్ వేజెస్ ఆక్ట్, - 1942 నవంబర్ 27న ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ లో రోజుకు ఎనిమిది గంటల పని దినాన్ని తెచ్చారు, అప్పటివరకు రోజుకు14 గంటలు పని చేసేవారు. -1943లో ఇండియన్ ట్రేడ్ యూనియన్ బిల్లు, -1943లో హెల్త్ ఇన్సూరెన్స్ ఆఫ్ వర్కర్స్ పై ప్రొఫెసర్.ఆధార్కర్ కమిటీకి సూచన, - 1944లో సెలవుల్లో కూడా జీతాలు చెల్లించే సవరణ బిల్లు, -1948లో కనీస వేతనాల చట్టం, -కరువు భత్యం డిఏ, - భవిష్య నిధి పిఎఫ్. ఏర్పాటు, -1948 ఇండియన్ ఫ్యాక్టరీలచట్టం - జవాబుదారీ తనం, -లేబర్ వెల్ఫేర్ ఆక్ట్, - ఎంప్లాయిమెంట్ ఎక్సేంజ్ -సర్వీస్ రూల్స్ ఫర్ ఎంప్లాయిస్, -కనీస వసతి సౌకర్యాల కల్పన, హౌసింగ్ పాలసీ,సమ్మె నేరం కాదు ప్రాథమిక హక్కుగా1938లో పారిశ్రామిక వివాదాల చట్టంతిరస్కరణ - సమ్మె హక్కుకు భంగం కలిగించే బిల్లు వ్యతిరేకించారు. -స్వతంత్ర కార్మిక యూనియన్లు ఏర్పడాలని సూచన, యాజమాన్యం పక్షాన నిలబడే ట్రేడ్ యూనియన్లు కార్మికులకు ద్రోహం చేస్తాయన్నారు -1943లో కార్మిక సంఘాల గుర్తింపు చట్టం -పారిశ్రామిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ,ఈ.ఎస్.ఐ ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్, ప్రారంభం, కార్మిక యాజమాన్య సమస్యల పరిష్కారం కోసం -లేబర్ డిస్ప్యూట్ యాక్ట్, -ఫ్యాక్టరీస్ యాక్టు, -సమ్మెకు చట్టబద్ధత జాగీర్దార్ వ్యవస్థ నిషేధం వంటివి. డా. అంబేద్కర్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపించాడు, నిజానికి భారతీయ కార్మికులు "భారతీయ కార్మిక దినోత్సవం.' గా నవంబర్ 27ను జరుపుకోవాలి ఎందుకంటే అప్పుడున్న 14 గంటల పనిదినం రద్దుచేసి 8 గంటలపని చట్టంగా అమలైంది, కానీ వామపక్ష అనుబంధ ఇతర రాజకీయ పార్టీలన్నీ కూడా మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం మాత్రమే జరుపుకుంటారు, కనీసం అంబేద్కర్ పేరును కూడా ఉచ్ఛరించరు. ఈదేశ కార్మికులకు ఇద్దరు శత్రువులు బ్రాహ్మణిజం, కాపిటలిజం, అన్నారు. స్త్రీల కోసం : ఒక జాతి ఔన్నత్యం ఎంతవరకు అభివృద్ధి చెందినదో తెలియాలంటే ఆ జాతిలో నివసిస్తున్న స్త్రీల అభివృద్ధిని చూసి అంచనా వేయవచ్చు.- స్త్రీలకోసం.. 8 వారాల వేతనంతో కూడిన ప్రసూతి సెలవు -పురుషులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం -స్త్రీ శిశు సంక్షేమ చట్టం -స్త్రీల ఆరోగ్య విషయాల్లో ప్రభుత్వం యాజమాన్యం శ్రద్ధ వహించడం. హిందూ కోడ్ బిల్లు స్త్రీల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చారు, ఆది తిరస్కరణకు గురైన కారణంగా, అంబేద్కర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. హిందూ కోడ్ బిల్లులో -స్త్రీలకు ఆస్తి హక్కు, -స్త్రీలకు విడాకుల హక్కు,- స్త్రీలు పునర్వివాహం చేసుకునే హక్కు,

-స్త్రీ పురుష సమానత్వపు హక్కు.

కర్షకుల కోసం: భూస్వామ్య వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించాడు -చిన్న రైతులు రైతు కూలీల వ్యవస్థను రక్షించాడు - దుర్వ్యవస్థలైన 'ఖోటీమహేశ్వర్ తన్ ' నిర్మూలన -చిన్న రైతులకు రిలీఫ్ బిల్లు, - శ్రామిక వేదిక నిర్మించుకోవాలని సూచన, కార్మిక రైతు కూలీ వర్గాలు కుల మత విచక్షణ తొలగించుకుని ఉద్యమాలు చేయాలన్నారు.

వివిధ రంగాలలో.. -భారతీయ గణాంక చట్టం -సాంకేతిక శిక్షణ పథకం

-కేంద్ర సాంకేతిక శక్తి బోర్డు -పవర్ గ్రిడ్ వ్యవస్థ -రాష్ట్ర డివిజన్ కమిషన్, -ఫైనాన్స్ కమిషన్, - కేంద్ర నీటి పారుదల కమిషన్, -రివర్ లింకేజీ ప్రాజెక్టు, -దామోదర్ వ్యాలీ ప్రాజెక్టు, -భాక్రానంగల్ ప్రాజెక్టు, -సోనిక్ రివర్ ప్రాజెక్టు, -రిజర్వ్ బ్యాంక్ రూపకర్త,

భారత దేశ ఆర్థిక సుస్థిరత, నియంత్రణ కోసం రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని డాక్టర్ అంబేద్కర్ భావించి, హిల్టన్ యంగ్ కమిషన్కు విజ్ఞాపన పత్రం సమర్పించాడు. డాక్టర్ అంబేద్కర్ రాసిన "ప్రాబ్లం ఆఫ్ రూపీ ఇట్ ఇస్ ఆరిజన్ అండ్ ఇట్స్ సొల్యూషన్" అనే గ్రంథం ఆధారంగానే 1934 ఏప్రిల్ 1వ తేదీన రిజర్వు బ్యాంకు నెలకొల్పారు.

పాత్రికేయుడిగా... "పాత్రికేయులు అంటే అక్షర గుమాస్తాలు కాదు" అని 1920లో మూక్ నాయక్ పత్రిక స్థాపించాడు, బహిష్కృత భారత్, సమత, జనత పత్రికలు నిర్వహించారు. రాజ్యాంగ రచన: 1947 ఆగస్టు 15న న్యాయ శాఖ మంత్రిగా నియామకం, 1947 ఆగస్టు 29న రాజ్యాంగ రచన సంఘానికి అధ్యక్షుడు అయ్యారు, రాజ్యాంగాన్ని రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులలో, 395 ఆర్టికల్స్ 9 షెడ్యూల్ 22 ప్రకరణలు మరియు 444 అధికరణాలు 22 ప్రకరణలతో రూపొందించి , మానవ హక్కుల పరిరక్షకుడిగా కొనియాడ పడ్డారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని సభ ఆమోదించడం, 1950 జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అమలు పరచడం జరిగింది. డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ రచన కోసం విదేశీ రాజ్యాంగాలు, బౌద్ధం, అశోకుని పరిపాలన గురించి చదివి, స్ఫూర్తి పొందారు, అందుకే ప్రపంచంలో అతిపెద్ద లౌకిక ప్రజాస్వామిక లిఖిత రాజ్యాంగాన్ని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రతత్వంతో రూపొందించగలిగారు. బౌద్ధం స్వీకరణ: అన్ని మతాల సారాంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట డాక్టర్ అంబేద్కర్ తాను ఏ ఇతర మతాలలో చేరనన్నారు, బుద్ధుని త్రికరణలు, పంచశీల, అష్టాంగ మార్గాలు. మానవాళికి సమతావాదం బోధించిన మార్గాన్నే ఎన్నుకుని, 1956 అక్టోబర్ 14 విజయదశమి రోజున నాగపూర్ లోని దీక్ష భూమిలో దాదాపు ఐదు లక్షల మంది సమక్షంలో బౌద్ధం స్వీకరించాడు. 1948లో అనారోగ్య కారణాల రీత్యా సబితను రెండవ వివాహం చేసుకున్నారు, అంబేద్కర్ వ్యక్తిగత కార్యదర్శిగా 'రత్తుజి' కడదాకా సేవలందించారు. చివరగా డా. అంబేద్కర్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూనే 1956 డిసెంబర్ 6న నిద్రలోనే కన్నుమూశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు.. "కులం పునాదుల మీద మీరు దేనిని నిర్మించలేరు ఒక జాతిని కానీ నీతిని కానీ", - 'రెండు వర్గాల మధ్య పోరాటం వారి జయాపజయాలకు దారితీస్తుంది కానీ ఒకే వర్గం మీద పోరాటం ఆవర్గ వినాశనానికి దారితీస్తుంది' -"మతమార్పిడుల వలన నా దేశం బలహీన పడుతుంది అది నా దేశ రక్షణకు సమగ్రతకు ప్రమాదం"

- "నేను ఏ విదేశీ మతాన్ని స్వీకరించను అది క్రైస్తవమైనా ఇస్లాం మతమైన"

- "విదేశీ మతాలు నా దేశానికి, సంస్కృతికి ప్రమాదకరం". అన్నారు.

తాను పుట్టిన భారతావనికి ఎన్నో సేవలందించి తన జీవితాన్ని, తన కుటుంబాన్ని త్యాగం చేసిన డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ మరణించిన తర్వాతే భారత ప్రభుత్వం అత్యున్నత భారత పురస్కారమైన 'భారతరత్న' ఇచ్చి గౌరవించింది, ఒకసారివి లేకరులు అంబేద్కర్ ను ఈ విధంగా ప్రశ్నిస్తారు నీకు దేశం ముఖ్యమా నీ ప్రజలు ముఖ్యమా అని.. అందుకు అంబేద్కర్ బదులిస్తూ మొదట నేను భారతీయుడను చివరగా నేను భారతీయుడనే. దేశానికి ఆపదలు ఎదురైతే తొలుత నాకు నా దేశమే ముఖ్యం, ఆతర్వాతే ఏదైనా ' అని బదులిచ్చాడు, అలాగే బౌద్ధం గురించి 'మీది హీనయానమా లేక మహాయానమా" అని అడుగగా "నాది నవయానం " అని అన్నాడు.

డా.. బి. ఆర్. అంబేద్కర్ సదా స్మరణీయుడు!!



**దానన్నగారి కృష్ణమూర్తి**
**మహాబోధి సాహిత్య వేదిక**

# మోడీ..హ్యాట్రిక్... పక్కానా..?

ఢిల్లీ: సార్వత్రిక ఎన్నికల్లో 400ఎంపీ స్థానాలు గెలుచుకుంటామంటున్నారు బీజేపీ నేతలు. రాజస్థాన్, ఎంపి, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలే తమ ధీమాకు కారణమని చెబుతున్నారు. సెమీ ఫైనల్లో.. క్వార్టర్ ఫైనల్లో ఎవరికి నచ్చింది వాళ్ళు పిలుచుకోవచ్చు కానీ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మాత్రం బీజేపీలో జోష్‌ను నింపాయి. సార్వత్రిక ఎన్నికలకు మరికొన్ని నెలలే సమయం ఉండగా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ లో బీజేపీ సాధించిన విజయాలు ఆ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సహాన్ని తీసుకొచ్చాయి. అటు కాంగ్రెస్ సైతం తెలంగాణను గెలుచుకున్నా.. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో అధికారాన్ని పోగొట్టుకుంది. మధ్యప్రదేశ్‌లోనూ శివరాజ్‌సింగ్ చౌహాన్ దెబ్బకు చేతులేత్తేసింది. ఇది కాంగ్రెస్‌కు గట్టి దెబ్బగానే చెప్పాలి. మిజోరం ఎన్నికల ఫలితాలను పక్కన పెడితే మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో బీజేపీ గెలవడం విశేషం. అంటే బీజేపీ 3-1తేడాతో ఈ సెమీస్ విజయాన్ని సాధించింది. తాజాగా జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలను బీజేపీ గెలుచుకుంది. కాంగ్రెస్ తెలంగాణతో సరిపెట్టుకుంటే బీజేపీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విజయఢంకా మోగించింది. ఈ విజయాలతో బీజేపీ ఖాతాలో 12 రాష్ట్రాలు వచ్చి చేరాయి. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, అసోం, చత్తీస్గఢ్, హర్యానా, ఉత్తరాఖండ్, త్రిపుర, మణిపూర్, గోవా, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ సోలోగా ప్రభుత్వాన్ని రన్ చేస్తోంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో సంకీర్ణ ప్రభుత్వాల్లో భాగంగా ఉంది. అటు కాంగ్రెస్ పరిస్థితి మాత్రం బీజేపీకి పూర్తి భిన్నంగా ఉంది. దేశ జనాభాలో కేవలం 8.51 శాతం ఉన్న కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ అధికారంలో ఉంది. 2019 ఏప్రిల్ 11 నుంచి మే 19 వరకు ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఓట్లను లెక్కించి మే 23న ఫలితాలు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో బీజేపీ 303 స్థానాలు గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఎన్డీఏ కూటమి సంఖ్యను కలపకుండానే బీజేపీ 272 మ్యాజిక్ ఫిగర్‌ను క్రాస్ చేసింది. లోక్‌సభలో మొత్తం 543 ఎంపీ సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. వీటిలో అత్యధికంగా ఎంపీల సంఖ్య ఉన్న రాష్ట్రం ఉత్తరప్రదేశ్. యూపీలో మొత్తం 80 ఎంపీ సీట్లు ఉన్నాయి. రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఈ మూడు(రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) రాష్ట్రాల్లో బీజేపీ భారీగా ఎంపీ స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందా లేదా అన్నదానిపై విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలను ప్రజలు ఒకేలాగా చూడరని కొంతమంది వాదిస్తుండగా.. అసెంబ్లీ రాష్ట్రాల గెలుపే పార్లమెంట్ ఎన్నికల్లోనూ కనిపించే అవకాశాలు ఉంటాయని మరికొంతమంది వాదిస్తున్నారు. గత ఎన్నికల్లో రిజల్ట్స్ ఎలా వచ్చాయో ఓ సారి గుర్తు చేసుకోమంటున్నారు. మొత్తం 25 ఎంపీ స్థానాలున్న రాజస్థాన్‌లో గత 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 24 సీట్లు గెలుచుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచినా పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కనీసం ఖాతా తెరవలేకపోయింది ఎఔఅ. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ బొక్కబోర్లా పడడంతో రానున్న జనరల్ ఎలక్షన్స్‌లో ఏ మేరకు రాణిస్తుందో చూడాలి. ఛత్తీస్‌గఢ్‌లో గత సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది. మొత్తం 11 ఎంపీ స్థానాలకు 9 స్థానాలను గెలుచుకుంది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ గెలిచింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ బీజేపీ విజయం సాధించింది. ఇది బీజేపీకి కంచుకోటగా మారిన రాష్ట్రం. మొత్తం 29 ఎంపీ స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో 2019 సార్వత్రిక ఎన్నికల్లో 28 స్థానాలను గెలుచుకుంది బీజేపీ. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను మట్టికరిపించింది. దీంతో రానున్న ఎన్నికల్లోనూ మధ్యప్రదేశ్‌లో బీజేపీ భారీగా ఎంపీ స్థానాలను గెలుచుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. ఐదు రాష్ట్రల ఎన్నికల్లో మొత్తం 21 ఎంపీలను ఎమ్మెల్మే అభ్యర్థులుగా బరిలోకి దింపింది బీజేపీ. వారిలో 9మంది ఓటమి చవి చూశారు. ఓడిన వారిలో మధ్యప్రదేశ్ నివాస్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన కేంద్ర మంత్రి ఫగ్గన్ సింగ్ కులస్తే కూడా ఉన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఏడుగురు చొప్పున, ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు, తెలంగాణలో ముగ్గురు ఎంపీలను ఆ పార్టీ బరిలోకి దింపింది. వీరిలో నలుగురు కేంద్రమంత్రులు ఉన్నారు. తెలంగాణలో పోటీ చేసిన బీజేపీ ఎంపీలంతా ఓడిపోయారు. వీరంతా రానున్న ఎన్నికల్లో మళ్లీ ఎంపీ స్థానాలకు పోటి చేసే అవకాశాలు ఉన్నాయి. ఇది కూడా బీజేపీకి ప్లస్ అంటున్నారు విశ్లేషకులు. ఎన్నికల్లో బీజేపీ పెద్ద రాష్ట్రాల్లో అత్యధిక సీట్లు గెలుచుకోని కూటమితో సంబంధం లేకుండానే సోలోగానే ప్రభుత్వం ఏర్పాటు చేసే విక్టరీ కొట్టింది. యూపీలో మొత్తం 80 స్థానాలుంటే అందులో 62 స్థానాలు గెలుచుకోగా.. వచ్చే ఏడాది కూడా ఉత్తరప్రదేశ్‌లో ఇదే స్థాయి గెలుపు ఉంటుందన్న అంచనా ఉంది. ఇటు యూపీ తర్వాత అత్యధిక స్థానాలున్న మహారాష్ట్ర(48)లో బీజేపీ గత ఎన్నికల్లో 23ఎంపీ స్థానాలు గెలుచుకోగా.. ప్రస్తుతం శివసేనలోని షిండే వర్గంతో కలిసి ప్రభుత్వాన్ని నడుపుతోంది. ఇటు వెస్ట్ బెంగాల్‌లో థగ్ ఆఫ్ వార్ జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తం 42 ఎంపీ స్థానాలున్న పశ్చిమబెంగాల్‌లో గత ఎన్నికల్లో బీజేపీ 18స్థానాలతో సరిపెట్టుకుంది. ఇటు అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఓడిపోయింది. ఇక అధికారంలో ఉన్న మమత బెనార్జీ టీఎంసీ ప్రస్తుతం ఇండియా కూటమిలో భాగంగా ఉంది. అటు బీహార్‌లో 40ఎంపీ స్థానాలు ఉండగా.. గతంలో మిత్రపక్షంగా ఉన్న నితీశ్‌కుమార్ మోదీతో వీడిపోయి ఇండియా కూటమికి మద్దతుగా నిలుస్తున్నాడు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఇక ఈ ఏడాది కాంగ్రెస్ గెలుచుకున్న మరో రాష్ట్రం కర్ణాటక. ఈ రెండు దక్షిణాది రాష్ట్రాలు. ఇక మిగిలిన మూడు దక్షిణాది రాష్ట్రలైన ఏపీ, తమిళనాడు, కేరళలో బీజేపీకి ఓటు బలం చాలా తక్కువ. ఏపీలో టీడీపీతో పెట్టుకునే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. అయితే ఇది వరకు వర్క్ అవుట్ అవుతుందో ఇప్పుడైతే చెప్పలేం. ఎందుకంటే తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ క్యాడర్ కాంగ్రెస్ సభల్లో కనిపించింది. కాంగ్రెస్‌కు నేరుగా సపోర్ట్ చేసింది. అటు తమిళనాడులో అన్నాడిఎంకే బీజేపీతో తమ ఫ్రెండ్‌షిప్‌ను కట్ చేసుకుంది. కేరళలో బీజేపీకి ఆదరణ తక్కువేనంటారు విశ్లేషకులు. ఈ ఐదు రాష్ట్రల కలిపి 129 ఎంపీ స్థానాలున్నాయి. మొత్తం 543 సీట్లలో 400 సీట్లు గెలవాలంటే దక్షిణాదిన కూడా సీట్లు ఎక్కువగా గెలుచుకోవాల్సి ఉంటుంది. అది పొత్తులతోనే సాధ్యం. ఈ పొత్తులపై ఇప్పటివరకు స్పష్టమైన క్లారిటీ అయితే లేదు కానీ.. కర్ణాటక, తెలంగాణలో బీజేపీ భారీ స్థాయిలో ఎంపీ స్థానాలను గెలుచుకోవాలని తీవ్రంగా ప్రయత్నించే అవకాశాలున్నాయి. కర్ణాటకలో మొత్తం 28 ఎంపీ స్థానాలు ఉండగా.. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 25 ఎంపీస్థానాలను గెలుచుకుంది. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం చావుదెబ్బ తిన్నది. అయితే ఎంపీ ఎన్నికలనే సరికి ప్రజలందరూ మోదీని చూసి ఓటు వేస్తారంటున్నారు బీజేపీ నేతలు. మోదీ ఛారిష్మాతోనే మరోసారి అధికారంలోకి వస్తామని.. ఈసారి ఏకంగా 400 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



## బాపట్ల జిల్లాలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



బాపట్ల జిల్లా ప్రజపాలన డిసెంబర్ 5: వర్షాలు కారణం గా పంట నష్టపడిన రైతులకు అత్యవసర పరిస్థితి గా పరిగణించి పూర్తి నష్టాన్ని చెల్లించి ఆదుకోవాలి. మెట్ట భూమి సాగు కొద్ది ప్రాంతాలు మినహా అనేక మంది రైతులు నష్టాల ఊబిలో ఉన్నారు. మాగాణి భూముల లో గత నాలుగు సంవత్సరాలుగా వరి పంట సాగుదారులు నష్టాల ఊబిలో కూరుకుపోయారు. ప్రస్తుతం వడ్లు మంచి ధర ఉన్నప్పటికీ రైతుల వద్ద ధాన్యం నిల్వ లేదు. నిన్నటి వరకు సాగు నీరు లేక కష్టాలు పడిన రైతులు ఈరోజు అకాల వర్షాల కారణంగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. అనావృష్టి - అతివృష్టి అనే అడకత్తెరలో పోక చెక్కలా రైతు పరిస్థితి నేడు వున్నది. ఈ పరిస్థితుల్లో రైతులకు అర కొర సహాయం కాకుండా సంపూర్ణ నష్ట పరిహారం చెల్లించాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాను. స్వర్గీయ వై యస్ రాజశఖరరెడ్డి గారు 2008 వ సంవత్సరంలో కృష్ణా డెల్టా ఆధునీకరణ కు 4570 కోట్ల రూపాయల ప్రణాళిక తో ప్రారంభించిన పనులు ఇంతవరకు పూర్తి కానందున రైతులు సాగు నీరు మరియు మురుగు నీరు పారుదల కు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఇన్పుట్ సబ్సిడీ తో పాటు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్ట పరిహారం కోసం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు అత్యవసరం. ప్రస్తుతం ఉన్న పంటల భీమా పథకం రైతులకు ప్రయజనం కలిగే విధంగా అనేక మార్పులు చేర్పులు చేయవలసిన అవసరం ఉంది. దేశానికి వెన్నుముక అయిన వ్యవసాయ రంగం రైతుల కు లాభదాయకం గా లేని పక్షంలో దేశ ఆర్థిక వ్యవస్థ కుంటు పడుతుంది. కావున ప్రభుత్వాలు రైతుల సమస్యలను అత్యవసర సమస్య గా పరిగణించి పరిష్కరించాలి .... కళ్ళ%శీ% హరినాథరెడ్డి. పూర్వ అధ్యక్షుడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, నరసాయపాలెం, బాపట్ల జిల్లా.

## ఖలిస్థాన్ ఉగ్రవాది లఖ్‌బీర్ సింగ్ పాకిస్థాన్‌లో మృతి





ఇస్లామాబాద్ : జర్నైల్ సింగ్ భింద్రన్‌వాలే మేనల్లుడు, ఖలిస్థాన్ ఉగ్రవాది లఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబర్ 2న పాకిస్థాన్‌లో మరణించారు. లఖ్‌బీర్ గుండెపోటుతో మరణించినట్లు నిఘా వర్గాలు మంగళవారం తెలిపాయి. భింద్రన్‌వాలే మరణించిన అనంతరం లఖ్‌బీర్ సింగ్ పాకిస్థాన్ పారిపోయాడు. నిషేధిత సంస్థ ఖలిస్తాన్ జిందాబాద్ ఫోర్స్ అధ్యక్షుడు అయిన లఖ్‌బీర్ సింగ్ భారత్‌లో తీవ్రవాద కార్యకలాపాలలో పాల్గనడంతో భారత ప్రభుత్వం అతనిని గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. లఖ్‌బీర్ మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుండి తనకు ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. లఖ్‌బీర్ సింగ్ పంజాబ్‌కు డ్రగ్స్, ఆయుధాలు, పేలుడు పదార్థాలు పంపుతున్నాడని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలోని పలువురు ప్రముఖ వ్యక్తులను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు పేర్కొన్నాయి. 20 కేజీల ఆర్‌డిఎక్స్ పేలుడు పదార్థాలను కలిగి ఉన్న లఖ్‌భీర్‌ను నేపాల్‌లో అరెస్ట్ చేసింది. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అక్టోబర్‌లో పంజబాబ్‌లోని మోగాలో లఖ్‌బీర్ ఆస్తులను జప్తు చేసింది. 2021 మరియు 2023 మధ్య ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గన్నందుకు లఖ్‌బీర్‌పై ఆరు ఉగ్రవాద కేసులకు సంబంధించి ఈ దాడులు జరిపినట్లు ఎన్ఐఎ వెల్లడించింది. ఈ ఏడాది మేలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.



















## మిచాంగ్ తుఫాన్ పై అధికారుల సమీక్ష

అవనిగడ్డ :కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు అవని గడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, కృష్ణ జిల్లా ఎస్పీ జాషువా మిచాంగ్ తుపాను మీద సమీక్ష సమావేశం నిర్వహిం చారు. అవనిగడ్డ ఎంపీడీఓ కార్యాలయంలో సమావే శమైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, అవనిగడ్డ ఎమ్మె ల్యే సింహాద్రి రమేష్ బాబు అన్ని శాఖ ల అధికారులతో మిచాంగ్ తుఫాన్ రివ్యూ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ కోడూరు, నాగాయలంక సముద్ర తీర మండ లాలు కావడంతో ప్రజలను పునరా వాస కేం ద్రాలకు తరలించడం, వారికి అన్ని వసతులు కల్పిం చాలని అధికా రులను ఆదేశించారు.రివ్యూ మీటింగ్ అనంతరం నాగాయలంక మండలం ఏటిమొగలో ఏర్పాటుచేసిన పునరా వాస కేంద్రం సందర్శించి అక్క డి ప్రజలతో వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రా ల్లో నాణ్యమైన ఆహారం అందించా లని పునరావాస కేంద్రం నుండి తిరిగి వెళ్ళు నప్పుడు ఒక్కో కుటుంబానికి 2000లు ఒక కుటుంబం నుండి ఓకే వ్యక్తి వస్తే 1000లు అందజేయాలని అన్ని గ్రామా ల్లో వైద్య సేవలు అందుబాటులో ఉండాలని.. అన్ని శాఖల అధికారులు48 గంటలు అందుబాటులో ఉండా లని.. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఎస్పీ జాషువా మాట్లాడుతూ దివిసీమలో 200 మంది పోలీ సులను వివిధ సేవలు అందించడానికి ఏర్పాటు చేసామని యస్ డి ఆర్ ఫ్ రెండు బృందాలు మొత్తం 36 మందిని సిద్ధంగా ఉంచామని పడవలు,గజఈత గాళ్ళను సిద్ధం చేయాలని మత్యశాఖ అధికారులను ఆదేశించారు.

## సహాయ,పునరావాస చర్యల్లో తిరుపతి పోలీసులు

తిరుపతి :తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఏడితెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నదులు వంకలు వాగులు పొంగిపొర్లుతున్నాయి ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను పునరావస కేంద్రాలకు పోలీసులు తరలించారు. అక్కడ వారు పొందుతున్న సౌకర్యాలపై అనుక్షణం పర్యవేక్షణ చేస్తూ వారికి ఎలాంటి ఇబ్బందికర వాతావరణ కలగకుండా సహాయక చర్యలను చేపడుతున్నారు. భకారాపేట సమీపంలో మలినేనిపట్నం వద్ద బైక్ పై వెళ్తున్న కానిస్టేబుల్ పై చెట్టు విరిగిపడింది. 2004 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ సత్యకుమార్ మృ చెందాడు. కానిస్టేబుల్ మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు.

## తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను ఆదుకోవాలి

**బిజెపి కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య**




నందిగామ డిసెంబర్5 ప్రజా పాలన ప్రతినిధి: గత రెండు రోజులుగా మిచాంగ్ తుఫాను నేపథ్యంలో చా లామంది రైతులు పంట నష్టానికి గురయ్యారు ము ఖ్యంగా ప్రతి పంట మిర్చి వరి ధాన్యం తదితరులు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వారు దృష్టి సారించి దెబ్బతి న్న పంటలకు సంబంధించిన రైతులకు పూర్తిగా నష్ట పరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య స్థా నిక వ్యవసాయ అధికారి శ్రీనివాసరావుకు తెలిపారు

# పవన్ పార్టీకి మిగిలిందేమిటి..?



విశాఖపట్టణం, డిసెంబర్ 5, :తెలంగాణ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఎగ్జిట్ పోల్స్ చెప్పినట్టే జరిగింది. కాంగ్రెస్ అధికార పగ్గాలు అందేసుకుంది. హస్తం చేతిలోకి తెలంగాణ రాష్ట్రం చేరిపోయింది. తెలంగాణ ఎన్నికలు బీజేపీ ఒకరకమైన పాఠం నేర్పిస్తే.. అధికార బీఆర్ఎస్ కు అసలైన ప్రజానాడిని పరిచయం చేశాయి. ఇక తెలంగాణ రాజకీయాల్లో చెప్పుకోవాల్సిన ఒక పార్టీ ఈ ఎన్నికల్లో ఉంది. అది జనసేన. సినిమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చి.. ఫాన్ ఫాలోయింగ్ ని ప్రజా స్పందనగా అంచనా వేసుకుని పదిహేనేళ్లుగా రాజకీయాలలో తలమునకలై ఉన్నారు జనసేనాని పవన్ కళ్యాణ్. పార్టీ పెట్టి పదేళ్లయినా.. ఏపీ రాజకీయాల్లో ఓట్లు.. సీట్ల పరంగా ఏమాత్రం ప్రభావం చూపించలేకపోయిన పవన్.. ఇప్పుడు అక్కడ తెలుగు దేశంకు నమ్మదగిన మిత్రుడిగా మారిపోయారు. అయితే, విచిత్రం గా తెలుగుదేశం అధినేత చంద్ర బాబు అంటే మండిపడే బీజేపీ అధిష్టానానికి ఇష్టుడిగా ముద్ర వేసుకున్నారు. ఇటు బీజేపీతోనూ దోస్తీ.. అటు టీడీపీతో పొత్తు అంటూ ఏపీలో కన్ఫ్యూజన్ రాజకీయాలు చేస్తున్నారు. ఇక తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బరిలోకి దిగకుండానే చేతులెత్తేసిన సందర్భంలో.. నేనున్నాను అంటూ బీజేపీతో కల్సి తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో పోటీకి దిగారు పవన్ కళ్యాణ్. పొత్తు ప్రతిపాదన ఈయనే చేశారో.. బీజేపీ కోరుకుందో కానీ.. అటూ ఇటూ చేసి 8 స్థానాలలో బీజేపీ పొత్తుతో పోటీ చేయడానికి రెడీ అయిపోయింది. ప్రధాని నరేంద్ర మోదీతో హైదరాబాద్ నిర్వహించిన బీజేపీ అతిపెద్ద బహిరంగ సభలో ఆయన పక్కన సీటు ఇచ్చారు. ప్రధాని కూడా పవన్ కళ్యాణ్ ని పొగిడి దగ్గర చేర్చుకున్నారు. తరువాత పవన్ కళ్యాణ్ స్వయంగా ఐదు నియోజక వర్గాల్లో కొత్తగూడెం, సూర్యాపేట, దుబ్బాక, వరంగల్, కూకట్ పల్లి లో ర్యాలీ లు, బహిరంగ సభలు నిర్వహిం చారు. పెద్ద ఎత్తున ప్రజలు కూడా ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. కానీ, ఓటు వేసే సమయం వచ్చేసరికి అందరూ మొహం చాటేశారు. పవన్ కళ్యాణ్ చూడటానికి ఓకే కానీ.. ఓటుకు మాత్రం నో అని నిష్కర్షగా చెప్పేశారు. దీంతో డిపాజి ట్లు కూడా రాని పరిస్థితి జనసేన అభ్యర్థులది. సరే.. జనసేన గెలవ లేదు.. మరి జనసేనపొత్తుతో బీజేపీ కి ఏదైనా ఫలితం దక్కిందా అంటే అది కూడా ఏమీ కనిపించలేదు. ఇది పక్కన పెడితే.. అసలు జనసేన తెలంగాణలో ఎందుకు పోటీచేసింది? ఇది ఇప్పుడు పవన్ అభిమానులతో పాటు ఏపీ ప్రజలందరి మదినీ తొలిచేస్తున్న ప్రశ్న. పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నా రాజకీయ పరిణితి ఇప్పటికీ సాధించలేదా? అనే ఆవేదన వారిది. జనసేన తెలంగాణలో పోటీచేస్తున్న సందర్భంలో గ్రేటర్ పరిధిలోని కూకట్ పల్లిలో గెలుస్తుంది అని అంచనా వేశారు. దానికి కారణాలు ఉన్నాయి. ఎక్కువగా అక్కడ సెటిలర్స్ ఉండడం.. తెలుగుదేశం పార్టీకి అక్కడ కొంత పట్టు ఉండడం.. అలాగే, గతంలో జయప్రకాష్ నారాయణ గెలిచిన ఉదాహరణ కూడా ఉండడంతో చాలా మంది ఆ సీటుపై కొంత నమ్మకం పెట్టుకున్నారు. కానీ.. అక్కడ కూడా డిపాజిట్లు దక్కలేదు జనసేనకు. ఇందుకు కారణం చాలా స్పష్టం.. తెలుగుదేశం ఓటర్లు చాలామంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారు. ఓటు వేసినవారు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చారు. పవన్ కళ్యాణ్ కి టీడీపీ తో దోస్తీ ఉన్నాసరే అది ఇక్కడ పనిచేయదు అనుకున్నారు. జనసేనకు ఓటు వేసే వారు అక్కడ ఉన్నారు అనుకున్న సెటిలర్స్ లో చాలామంది సాఫ్ట్ వేర్ ఉద్యోగులే.. వారంతా ఓటు పక్కన పెట్టి సెలవులు పెట్టుకుని ఊర్లకు జంప్ అయిపోయారు. దీంతో డిపాజిట్ ఓట్లు కూడా దక్కలేదు. అవును ఇప్పుడు జనసేన ఇక్కడ ఒక్కసీటు గెలుచుకోలేకపోవడం ద్వారా ఏపీలో పరువు పోయినట్లయింది. అక్కడ టీడీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేస్తాను.. వైసీపీని ఓడించేస్తాను అని చెబుతున్న.. పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తారు? అసలే బీజేపీ టీడీపీతో దోస్తీకి విముఖంగా ఉంది. ఇక ఇక్కడ ఏదో చేసేస్తాడు అనుకున్న పవన్ వల్ల ఫలితం దక్కలేదు.. ఇప్పుడు ఏపీలో పవన్ తో కలిసి వస్తారా? అది అనుమానమే. అయినా, ఇంతకుముందులా పవన్ కల్యాణ్ ని మోదీ దగ్గరకు రానిస్తారా అనేది కూడా డౌటే. సినిమాలు వేరు.. రాజకీయాలు వేరు.. అది పవన్ కి స్పష్టంగా తెలుసు కానీ.. ఇలాంటి తప్పటడుగులు వేస్తున్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణలో పోటీచేసినపుడు.. రాజకీయంగా ఎవరినీ విమర్శించకుండా ఉండడమూ పెద్ద తప్పిదమే. కేసీఆర్ ను పల్లెత్తి మాట కూడా పవన్ అనలేదు. తన అభ్యర్థులను గెలిపించామని మాత్రమే కోరారు. రాజకీయాల్లో ప్రత్యర్థుల లోపాలను చెప్పకుండా.. తమకు ఓటు వేయమని అడిగితే అది జరిగే పై కాదు. ఏపీలో జగన్ మీద ప్రతి సభలోనూ ఒంటికాలుమీద లేచే పవన్ ఇక్కడ కేసీఆర్ ను ఏ మాత్రం విమర్శించకపోవడం కూడా విమర్శల పాలయ్యింది. ఇక్కడ ఒక ప్రశ్న కూడా తలెత్తుతుంది. ఏపీలో జగన్ ను అవినీతి అంటూ.. దుష్టపాలన అంటూ చెరిగి పారేసే పవన్.. ప్రజల్లో కాస్త ఇమేజ్ సృష్టించుకున్నారు. కనీసం జగన్ వ్యతిరేకుల్లో అయినా కొద్దిగా తన స్థాయి పెంచుకున్నారు. ఇక్కడ కేసీఆర్ ను ఏమీ అనకపోవడంలో అర్థం ఏమిటి? ఒకవేళ కేసీఆర్ పాలన అంత బావుంటే జనసేన ఇక్కడ పోటీ చేయాల్సిన అవసరం ఏముంది? తప్పు చేస్తే వదలను అని చెప్పే పవన్.. ఇక్కడ కేసీఆర్ లేదా బీఆర్ఎస్ నాయకులు ఎవరూ తప్పు చేయలేదని చెప్పడానికి పోటీ చేశారా? అసలు పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం ఎటు పోతోంది? ఇప్పుడు ఏ విధంగా ఏపీ ప్రజల దగ్గర తెలంగాణ ఓటమిని సమర్థించుకుంటారు? బీజేపీ టీడీపీని వదిలి పోటీచేయాలని అడిగితే ఏమి చేస్తారు? ఎందుకంటే.. తెలంగాణలానే.. ఏపీలో కూడా బీజేపీకి మొదటి శత్రువు చంద్రబాబే. అది బహిరంగ రహస్యం. మొత్తమ్మీద రాజకీయ పరిణితి లేకపోవడం.. దుందుడుకు విధానాలతో పవన్ జనసేన పార్టీని చుక్కాని లేని నావలా చేస్తున్నట్టు కనిపిస్తోందని రాజకీయ పండితులు భావిస్తున్నారు. తనకు ఒక్కడికీ ఇమేజ్ ఉంటే చాలదు.. రాజకీయం అంటే ప్రజల్లో నమ్మకం కలిగించాలి.. సరిగ్గా ఆ నమ్మకం కలుగుతున్న సమయంలో పవన్ కళ్యాణ్.. తెలంగాణలో పోటీ ద్వారా రాజకీయంగా రిస్క్ చేశారని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ ఏమి చేయబోతున్నారనేది అందరిలోనూ ఆసక్తి కలిగిస్తోంది.

## 17న ఒకే వేదికపై చంద్రబాబు, పవన్



విశాఖపట్టణం, డిసెంబర్ 5, :రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశాలు పూర్తయ్యాయి. సమన్వయ కమిటీ సమావేశాలు సైతం సంతృప్తికరంగా జరిగాయి. రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నానికి వైసీపీ ప్రయత్నిస్తోందని.. తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. అక్కడి ప్రజలు మార్పు కోరుకున్నారు. కెసిఆర్ ను అధికారం నుంచి దూరం చేసి కాంగ్రెస్ కు పట్టం కట్టారు. ఇక తరువాత అందరూ చూపు ఏపీపైన పడింది. ఇక్కడ కూడా మార్పు తధ్యమని టిడిపి, జనసేన వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఆ రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో దూకుడు పెంచాలనిఇరు పార్టీల అధినేతలు చంద్రబాబు,పవన్ లు డిసైడ్ అయ్యారు. భారీ బహిరంగ సభకు సైతం ప్లాన్ చేశారు. ఇరువురు నేతలతో పాటు రెండు పార్టీలకు చెందిన కీలక నాయకులు సభలో మెరవనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశాలు పూర్తయ్యాయి. సమన్వయ కమిటీ సమావేశాలు సైతం సంతృప్తికరంగా జరిగాయి. రెండు పార్టీల మధ్య పొత్తు విచ్ఛిన్నానికి వైసీపీ ప్రయత్నిస్తోందని.. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే ఎన్నికల్లో పొత్తు అనివార్యమని.. ఈ పొత్తు రాష్ట్ర ప్రజల కోసమేనని పవన్ స్పష్టమైన ప్రకటన చేశారు. పార్టీ శ్రేణులకు దిశా,నిర్దేశం చేశారు.అయితే సీట్ల సర్దుబాటు, ఓట్ల బదలాయింపు పై అటు చంద్రబాబు, ఇటు పవన్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముందుగా ఇరువురు నేతలు బయటకు వచ్చిరెండు పార్టీల శ్రేణులతో పాటు రాష్ట్ర ప్రజలకు బలమైన సందేశం ఇవ్వాలని భావిస్తున్నారు.ప్రస్తుతం లోకేష్ యువ గళం పాదయాత్ర కొనసాగుతోంది. చంద్రబాబు అరెస్టుతో నిలిచిపోయిన పాదయాత్ర ఇటీవలే ప్రారంభమైంది. అయితే మారిన పరిస్థితులతో షెడ్యూల్ ని మార్చారు. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు కాకుండా.. విశాఖ జిల్లా భీమిలిలో ముగించేందుకు నిర్ణయించుకున్నారు. యువగళం యాత్రలో మార్పులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నిజానికి జనవరి మొదటి వారం వరకు జరగాల్సి ఉన్న యాత్రను ఈ నెల 17నే ముగించాలని నిర్ణయించారు. శ్రీకాకుళం జిల్లా వరకు కూడా కాకుండా విశాఖపట్నం జిల్లాలోనే యాత్రను ముగించనున్నారు. ఈ నెల 17 నాటికి యువగళం పాదయాత్ర భీమిలికి చేరుకుంటుంది. ఈ నియోజకవర్గంలో యాత్రను ముగించనున్నారు.డిసెంబర్ 6న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటకు యువగళం పాదయాత్ర చేరుకుంటుంది. అక్కడ నుంచి 11 రోజులపాటు విశాఖపట్నం వ్యాప్తంగా లోకేశ్ పాదయాత్ర చేయబోతున్నారు. వైఎస్ఆర్ సీపీ భూ కబ్జాలు, అక్రమాలు, రిషికొండ తవ్వకాలు వంటి వాటిపై నారా లోకేశ్ తన గళాన్ని వినిపించనున్నారు. అనంతరం డిసెంబర్ 17న పాదయాత్రకు ముగింపు సభ ఉంటుంది.ఈనెల 17న పాదయాత్ర ముగియనుంది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. లక్షలాదిమంది కార్యకర్తలతో భారీ మీటింగ్ కు టిడిపి నేతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సభకు చంద్రబాబు, పవన్ లతోపాటు రెండు పార్టీల నాయకులు, శ్రేణులు హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. ఈ సభ ద్వారా ఎన్నికల సమర శంఖం పూరించాలని డిసైడ్ అయ్యారు.

## తీర ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

బాపట్ల : మిచౌంగ్ తుపాను ప్రభావం బాపట్లపై ఉన్నందున ప్రజలు బయటకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు.తుపాను నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలసి సూర్యలంక తీర ప్రాంతంలో పర్యటించారు. ముందస్తుగా జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. తదుపరి ఆయన సూర్యలంకకు చేరుకున్నారు. సముద్రంలో ఎగసిపడుతున్న అలల ఉధృతిని పరిశీలించారు. బాపట్ల జిల్లాకు వచ్చిన ఎన్ డి ఆర్ ఎఫ్(నేషనల్ డిజాస్టర్ రిలీఫ్ ఫోర్స్) బృందం అధికారి బబ్లు బిశ్వాస్ తో మాట్లాడారు. బృందం సభ్యుల విధుల నిర్వహణపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

# ఏపీపై కాంగ్రెస్ దృష్టి..!



విజయవాడ, డిసెంబర్ 5, : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక ఏపీ పై ఫోకస్ పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇక్కడ వైసిపికి ఓటమి ఎదురైతే నే కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులు, క్యాడర్ అంతా కాంగ్రెస్ పార్టీదే. కానీ సంతృప్తికర స్థాయిలో నేతలతో పాటు క్యాడర్ లేదు. ఒకవేళ ఏపీలో వైసీపీ ఓడిపోతే.. కాంగ్రెస్ ఆటోమేటిక్ గా బలోపేతం అవుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం పదవులు అనుభవించిన వారు ఉన్నారు. 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ప్రజాగ్రహానికి గురైంది. కాంగ్రెస్ పార్టీకి ఏపీలో ఆదరణ లేకపోయింది. దీంతో నాయకులు వైసిపి బాట పట్టారు. కానీ అక్కడకు వెళ్లిన వారు ఏమంత సంతృప్తికరంగా లేరు. బొత్స సత్యనారాయణ లాంటి నాయకుడు 2019 ఎన్నికలకు ముందు ఆ పార్టీలో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుం దని ఆశించి.. ఆయన వైసీపీలో ఆలస్యంగా చేరారు. ఇప్పుడున్న సీనియర్లకు జగన్ అంటే మింగుడు పడడం లేదు. కానీ ప్రత్యామ్నా యంగా వేరే అవకాశం లేదు. అదే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయితే మాత్రం వైసీపీలో కీలక నేతలు యూటర్న్ తీసుకునే అవకాశం ఉంది.ఇక కాంగ్రెస్ అధినాయకత్వం ఫోకస్ ఏపీ పై పెట్టనున్నట్లు సమాచారం. ఇప్పటికే రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. పార్టీ హై కమాండ్ తో నేరుగా ఆమె చర్చలు జరిపారు. కానీ ఎందుకో ఆమె కాంగ్రెస్ లో చేరకుండా.. ఎన్నికల్లో బాహటంగా మద్దతు ప్రకటించారు. అయితే ఇప్పుడు కాంగ్రెస్ అక్కడ విజయం సాధించడంతో షర్మిల ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది చూడాలి. ఆమె కాంగ్రెస్లో చేరితే ఏపీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఏపీలో చాప కింద నీరులా కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవ్వడం ఖాయమని టాక్ నడుస్తోంది.వచ్చే ఎన్నికల్లో వైసిపి ఓటమి చవిచూస్తే.. ఆ పార్టీలోనే అసంతృప్త నాయకులు, సీనియర్లు సొంత పార్టీలోకి క్యూ కట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ జాబితాలో కొందరు మంత్రులు కూడా ఉండడం విశేషం. ప్రస్తుతం జగన్ చర్యలతో కొందరు నాయకులు అసంతృప్తిగా ఉన్నారు. వారంతా ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్నారు. వైసీపీలో ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో సగానికి పైగా.. పూర్వాశ్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. కాంగ్రెస్ భావజాలంతో ఉన్నవారే. అందుకే ఏపీలో వైసీపీ ఓడిన మరుక్షణం వారంతా మాతృ పార్టీకి టర్న్ అయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే ఇప్పటినుంచి పార్టీని గాడిలో పెడితే.. 2024 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ పార్టీ బలపడడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బైకులు దొంగతనం చేసిన వ్యక్తులు అరెస్టు



బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధివైయస్సార్ జిల్లా బద్వేలు అర్బన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం టూ వీలర్ దొంగతనాలు చేసిన ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ ఏడు బైకుల స్వాధీనం. బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో డీఎస్పీ వంశీధర్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో టూ వీలర్ దొంగతనాలు పలు ప్రాంతాలలో, ఎక్కువ కావడంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని వారు పొద్దుటూరు కు చెందిన మల్లె భరత్, మైదుకూరుకు చెందిన జగన్నాధం అశోకుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు పది లక్షల 50 వేలు విలువగల 7 మోటారు సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నామని ముద్దాయిల అరెస్టు చేసి కోర్టులో ఆధారపరుస్తామని తెలిపారు మోటార్ సైకిల్ రికవరీ ప్రత్యేక బృందంలో పాల్గొన్న ఇద్దరు ఐ డి,పార్టీ పోలీసులు ముగ్గురు స్టేషన్ కానిస్టేబుల్ కు డీఎస్పీ గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు, ప్రజల అప్రమత్తంగా ఉండాలని దొంగలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు వారు తెలిపారు. ఈ సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్, సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మా సమస్యలు తీర్చండి..



కడప జిల్లా ప్రజాపాలన ప్రతినిధి : బద్వేల్ మున్సిపాలిటీలోని 21వ వార్డు గాంధీ నగర్ లో గత 30 సంవత్సరాలుగా 40 కుటుంబాలు ఇక్కడనే జీవన సాగిస్తుండగా ఇంతవరకు ఒక రోడ్డు గానీ కాలువలు గాని సరైన కరెంటు సౌకర్యం కూడా లేక చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు రోడ్లు సరిగా లేక వర్షం పడిందంటే ఈ రోడ్ లో నడవాలి అంటే చాలా ఇబ్బందికరంగా ఉందినిన్న పడిన వర్షానికి ఒక పెద్ద ముసలావిడా కింద పడి కాలు తిరగడంతో కడపకు తీసుకుపోవడం జరిగింది ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న కూడా పట్టీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు గతంలో ఎంతోమంది ఇక్కడికి వచ్చి రోడ్డు వేస్తామని చెప్తున్నారు కానీ ఇంతవరకు ఎవరు వేయలేదు మేము మనుషులం కాదా మేము ఇక్కడ నివాసం ఉండాలా లేదా ఓట్ల కోసం మాత్రం మా ఇంటి దగ్గరికి వస్తారు కానీ ఓట్లు అయిపోయిన తర్వాత మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు.

## మీచౌంగ్ తుఫాన్ కారణంగా చేతికొచ్చిన పంట పాడైపోయి బాధపడుతున్నరైతులు



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్ 5 :బాపట్ల పట్టణంలో 31 వ వార్డుకు చెందిన మాజీ టౌన్ ప్రెసిడెంట్ నరాలశెట్టి ప్రకాష్ రావు గారి మెట్ట పొలంలో, వేసిన మిరప తోట రేపో .మాపో కోతకొచ్చిన సమయంలో వర్షం కారణంగా నీట మునిగిన మిరప తోట అదేవిధంగా వరి పంట కోత కోసే సమయానికి నీట మునిగిన వరి పొలాలు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఏ విధంగా సహాయ సహకారాలు చేపట్టగలరని రైతులందరూ ఆశతో ఎదురుచూస్తున్నారు.

# ఇంకా ఆగని ఓట్ల రచ్చ..



విజయవాడ, డిసెంబర్ 5, :ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాలో అవకతవకల అంశం రాజకీయం దుమారం రేపుతోంది. అధికార వైసీపీ నేతలే ఓటర్ల జాబితాలో టీడీపీ, జనసేన సానుభూతి పరుల ఓట్లు తొలగిస్తున్నారని తెలుగు దేశం పార్టీ, జనసేన ఆరోపిస్తున్నాయి. ఇదే అంశంపై ఇరు పార్టీలు అటు ఎన్నికల కమిషన్‌తో పాటు, ఇటు జిల్లాల వారీగా కలెక్టర్లను కలిసి పిర్యాదులు చేస్తున్నారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో కొందరు అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో తప్పుడు ఓటర్ల జాబితా తయారు చేస్తున్నారని టీడీపీ, జనసేన పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు.ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలు ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై కూడా కలిసి పోరాటం చేయాలని నిర్ణయానికి వచ్చాయి. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితాలో జరిగిన అవతవకలను కేంద్రీకరించి వాటిని ప్రజల్లోకి వెళ్లి వివరించాలని భావిస్తున్నాయి. అందులో భాగంగా రెండు పార్టీలు నేతలు రాష్ట్రంలోని అన్ని నియజకవర్గాల్లోనూ ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితాలో పేర్లను పరిశీలిస్తున్నారు. కొత్త ఓటర్ల చేరిక, పోలింగ్ బూత్‌ల మార్పు, ఓటర్ల డబల్ ఎంట్రీపై ప్రతి ఇంటికి వెళ్ళి వరిశీలించనున్నారు.ఏపీ లో ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నా నేపథ్యంలో ప్రజా సమస్యలు ప్రభుత్వ వైఫల్యాలతో పాటు అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి ఓటర్ల జాబితాపై ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల ముసాయిదా ప్రకటించిన నేపథ్యంలో వీటిపై క్షేత్ర స్థాయిలో జనసెన టీడీపీ నేతలు స్వయంగా వెళ్లి పరిశీలించనున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా వచ్చిన సమాచారం మేరకు వచ్చిన వివరాలను సేకరించిన ఇరు పార్టీలు వరుసగా ఎన్నికల కమిషన్ దృష్టికి అన్ని అంశాలను తీసుకుని వెళ్ళాయి. అయితే ఈ విషయంలో 100 రోజుల ఉమ్మడి కార్యాచరణ పేరుతో ప్రతి ఇంటికి జనసేన, టీడీపీ జెండాలతో వెళ్లి ఓటర్ల జాబితాలను పరిశీలించడంతో పాటు తమ పరిశీలనలో వచ్చిన అన్ని అంశాలను పార్టీ అధిష్టానం దృష్టికి నివేదికల ఇవ్వనున్నాయి.ఏపీలో ఓటర్ల జాబితా సవరణపై టీడీపీ, జనసేన సీరియస్‌గా దృష్టి సారించాయి. దేశమంతా ఓటు వెరిఫికేషన్ ప్రక్రియ జరిగితే ఏపీలో ఎందుకు చేపట్టలేదని టీడీపీ జనసేన ప్రశ్నిస్తున్నాయి. ఏపీలో 10 లక్షల ఓటర్లకు సంబంధించి ఫార్మ్ 6,7,8ని అప్లయ్ చేశాయని వీటిపై ఈసీ దృష్టి సారించడం లేదని రెండు పార్టీల నేతలు అంటున్నారు.అలాగే, గతంలో ఏపీలో ఒకే కుటుంబంకు చెందిన ఓట్లు ఒకే పోలింగ్ బూత్ పరిధిలోకి వచ్చేవని ఇప్పుడు అందుకు భిన్నంగా పోలింగ్ బూత్ లలో మార్పులు చేశారని టీడీపీ, జనసేన నేతలు ధ్వజమెత్తారు. ఏపీలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు, దాదాపు 150 వరకు పోలింగ్ స్టేషన్ల ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా, వాటిపై చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు టీడీపీ, జనసేన నేతలు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల పరిధిలో ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి పరిశీలన చేపడుతున్నాయి.పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ బూత్‌ల వరకు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. మరోవైపు కొన్ని చోట్ల పోలింగ్ బూత్ ల మార్పుపై సైతం హై కోర్టును ఆశ్రయించాయి. ఇప్పటికే ఉమ్మడి ప్రకాశం జిల్లా, విశాఖపట్నం జిల్లాకు చెందిన నేతలు హై కోర్టులో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్న అవకతవకలపై పిటిషన్లు సైతం దాఖలు చేయగా, వీటిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఇదిలా ఉంటే కొత్త ఓటర్ల చేరిక పేరుతో పాత ఓటర్లను తొలగిస్తున్నారని రెండు పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలన్న ఆదేశాలతో ప్రత్యేకంగా ప్రతి ఇంటికి వెళ్ళి పర్యటనలు చేస్తున్నారు.ఓట్ల తొలగింపు సవరించిన జాబితా, టీడీపీ, జనసేన చేస్తున్న ఆరోపణలపై తీవ్ర స్థాయిలో మండిపడుతోంది వైసీపీ. గత ప్రభుత్వ హయాంలో లక్షల కొద్ది కొత్త ఓట్ల చేరిక పేరుతో టీడీపీ నేతలే వైసీపీ సానుభూతి పరుల ఓట్లు తొలగించారని ఇటీవల టీడీపీ, జనసేన పార్టీలకు వ్యతిరేక ఫలితం వస్తుందని భావించిన రెండు పార్టీల నేతలు నియోజకవర్గాల్లో ఇదే రకమైన నిర్ణయాలు అమలు చేశారని వైసీపీ అంటోంది. డూప్లికేట్ ఓట్లు, డీ రిజిస్ట్రేషన్, ఓటర్ల రీ ఎన్‌రోల్‌మెంట్‌కు టీడీపీ, జనసేన ప్రయత్నిస్తుందని వైసీపీ ఆరోపిస్తోంది.ఏపి, తెలంగాణాలలో డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని ఒకే వ్యక్తికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలో ఓటు ఉందన్న అంశాన్ని తామే సీఈఓకు పిర్యాదు చేశామని ఎన్నికలలో పోటీ చేయలేని టీడీపీ, జనసేన నేతలే తమపై విమర్శలు చేస్తున్నారని వైసీపీ అంటుంది. ఎన్నికల సిబ్బంది వైసీపీకి సహకారం అందించారని అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఓట్లు తొలగించారని, ఓట్లు చేర్పించారని ఇలా ఆరోపణలు చేస్తున్నారనీ అస్సలు జాబితా సవరణకు కొత్త ఓట్ల చేరికలు తొలగింపు తమకు ఏమి సంబంధం అని వైసీపీ ప్రశ్నిస్తుంది.ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రత్యామ్నాయం లేక క్యాంపులు ఏర్పాటు చేసి ఓట్ల తొలగింపు అంశాన్ని రాజకీయ ఎజెండాగా మార్చుకుని టీడీపీ, జనసేన జెండాలతో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని వైసీపీ అంటోంది.ఏపీలో ఓటర్ల జాబితా వ్యవహారంలో టీడీపీ, జనసేన పార్టీలు తమ ఎన్నికల ఎజెండాగా మార్చుకుని ప్రజల్లోకి వెళ్తున్నాయి చూడాలి మరీ. ఈ వ్యవహారానికి ఎప్పటికీ చెక్ పడుతుందో.. లేదా? ఎన్నికల వరకు ఇదే అంశాన్ని ప్రజల్లోకి వెళ్లేందుకు రాజకీయ ఎజెండాగా మార్చుకుంటాయా అనేదీ..!

# సంక్రాంతికి రైళ్లు ఫుల్...



కాకినాడ, డిసెంబర్ 5, :సంక్రాంతి.. తెలుగు లోగిళ్లలో పెద్ద పండుగ. ఉపాధి కోసం సొంతూరు వదిలి పట్టణాల్లో బతుకుతున్న ఎంతో మంది పండుగకు తమ ఊరికి వెళ్లి కుటుంబంతో సరదాగా గడపాలని అనుకుంటారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి పెద్ద సంఖ్యలో తరలి వెళ్తారు. అయితే, సుదూర ప్రాంతాలకు ఇప్పటికే అన్ని రైళ్లల్లోనూ రిజర్వేషన్లు నిండిపోయాయి. ఏ రైలు చూసిన వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. ముఖ్యంగా, విజయవాడ, గుంటూరు, విశాఖ, రాజమండ్రి ప్రాంతాలకు రైళ్లల్లో రిజర్వేషన్లు పూర్తయ్యాయి. గోదావరి ఫలక్ నుమా దురంతో, విశాఖ వందే భారత్ , గరీబ్ రథ్ రైళ్లల్లో సైతం రిజర్వేషన్లు ఖాళీ లేకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చాంతాడంత వెయిటింగ్ లిస్ట్ ఉన్నా, ఇంకా నెల రోజుల టైం ఉండడంతో రిజర్వేషన్ దొరుకుతుందన్న ఆశతో టికెట్స్ చేసుకుంటున్నారు. ప్రధాన రైల్వే స్టేషన్లలో టికెట్ రిజర్వేషన్ కోసం వెళ్తే ఏ రైలు చూసినా వందల సంఖ్యలో వెయిటింగ్ లిస్ట్ ఉంటుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని రైళ్లకు రిగ్రెట్ అని కూడా వస్తోంది. ఉత్తరాంధ్ర వైపు వెళ్లే రైళ్లకు 2 నెలల ముందే రిజర్వేషన్లు పూర్తైనట్లు తెలుస్తోంది. ప్రయాణికుల కోసం కొన్ని ప్రత్యేక రైళ్లను ద.మ రైల్వే నడుపుతున్నా అవి కూడా చాలడం లేదు. పండుగ రద్దీ దృష్ట్యా మరిన్ని రైళ్లు నడపాలని, అదనపు బోగీలు సైతం ఏర్పాటు చేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు. ఏపీ నుంచి వచ్చి హైదరాబాద్ లో పని చేస్తున్న ఉద్యోగులు, పోటీ పరీక్షలకు ఇక్కడ సిద్ధమయ్యే విద్యార్థులు అధిక సంఖ్యలో సొంతూళ్లకు వెళ్లేందుకు ముందుగానే రిజర్వేషన్ చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది.2024 జనవరి 14, 15, 16 తేదీల్లో సంక్రాంతి పండుగ దృష్ట్యా, జనవరి 11, 12, 13 తేదీల్లో నడిచే రైళ్లు ఇప్పటికే బుకింగ్ తో నిండిపోయాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి విశాఖ వైపు వెళ్లే రైళ్లు విశాఖ, గోదావరి, జన్మభూమి, ఫలక్ నుమా, వందే భారత్, ఈస్ట్ కోస్ట్, జన్మభూమి, గరీభ్ రథ్ తో పాటు చెన్నై, ముంబయి, బెంగుళూరు నుంచి ఒడిశా వైపునకు వెళ్లే రైళ్లకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఈ క్రమంలో పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రధాన రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే, కొన్ని ప్రత్యేక రైళ్లల్లో కనీస సౌకర్యాలు కూడా ఉండడం లేదని వాపోతున్నారు. ఈసారి ఇబ్బంది లేకుండా చూడాలని పేర్కొంటున్నారు.మరోవైపు, కాజీపేట - వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య మూడో లైన్ పనుల కారణంగా కాజీపేట - విజయవాడ మార్గంలో నడిచే పలు రైళ్లను అధికారులు రద్దు చేశారు. గుంటూరు - సికింద్రాబాద్ ఇంటర్ సిటీ ఈ నెల 10 నుంచి 18 వరకూ, సికింద్రాబాద్ - విజయవాడ శాతవాహన ఎక్స్ ప్రెస్ ఈ నెల 7వ తేదీతో సహా 10 నుంచి 18 వరకూ, సికింద్రాబాద్ - భద్రాచలం రోడ్డు కాకతీయ ఎక్స్ ప్రెస్ ఈ నెల 6వ తేదీతో పాటు 10 నుంచి 18 వరకూ రద్దు చేసినట్లు చెప్పారు. అలాగే, ఆదిలాబాద్ - తిరుపతి కృష్ణా ఎక్స్ ప్రెస్ ఈ నెల 5 నుంచి 19 వరకూ రద్దు చేసినట్లు పేర్కొన్నారు.కాజీపేట - డోర్నకల్, డోర్నకల్ - విజయవాడ ప్యాసింజర్ పుష్ పుల్ రైళ్లను ఈ నెల 10 నుంచి 18 వరకు, కాజీపేట - తిరుపతి, లింగంపల్లి నుంచి కాకినాడ వెళ్లే గౌతమి రైళ్లను కూడా ఈ నెల 10 నుంచి 18 వరకు రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 నుంచి 19 వరకు కాజీపేట వరకు మాత్రమే నడుస్తుందని తెలిపారు. భద్రాచలం రోడ్ నుంచి బల్లార్షా వెళ్లే సింగరేణి ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి 8 వరకు, 10 నుంచి 19 వరకు హసన్పర్తి రోడ్ వరకు మాత్రమే నడుస్తుందని రైల్వే అధికారులు స్పష్టం చేశారు.

# తిరుమలలో రికార్డ్ స్థాయి వానలు



తిరుమల, డిసెంబర్ 5, : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఏడుకొండలపై తీవ్రంగా చూపింది. గత నాలుగు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి తిరుమలలో గత 24 గంటల్లో 100 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా, శేషాచలంలోని జలాశయాలు పూర్తిగా జలకళ సంతరించుకుంది. తుఫాన్ ప్రభావం తీవ్రతరం కారణంతో భారీగా వరద నీరు జలాశయాలకు చేరుకోవడంతో పూర్తి స్థాయిలో నిండుకున్నాయి. దీంతో ఉదయం పాపవినాశనం, ఆకాశగంగ, గోగర్భం, కుమారధార, పసుపుధార డ్యాంల గేట్లను టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎత్తి వేయనున్నారు. పాపవినాశనం డ్యాంకు 697.14 మిల్లీ మీటర్ల నీటి మట్టం ఉండగా, ప్రస్తుతం 693.60 మిల్లీమీటర్ల వరదనీరు చేరుకుంది.. ఇక గోగర్భం డ్యాంకు 2894'0 నీటి మట్టం కలిగి ఉండగా, ప్రస్తుతం 2887 వరకూ వరద నీరు చేరుకుంది. ఆకాశగంగ డ్యాంకు 865.00 మిల్లీమీటర్ల వరకూ నీట్టమట్టం కలిగి ఉండగా ప్రస్తుతం 859.80 వరద నీరు చేరుకుంది. 898.24 నీటిమట్టం కలిగిన కుమారధార డ్యాంకు ప్రస్తుతం 896.20మిల్లీలీటర్ల వరద నీరు చేరుకుంది.. 898.28 మిల్లీలీటర్ల నీటిమట్టం కలిగిన పసుపుధార డ్యాంకు 895.90మిల్లీ లీటర్ల వరద నీరు చేరుకుంది. రాబోయే 214 రోజులకు జలాశయాల్లోని నీరు టీటీడీ అవసరాలకు ఉపయోగపడుతుంది.తుఫాను వలన ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా రెండు ఘాట్ రోడ్లలో పొగ మంచు దట్టంగా కమ్ముకుంది. ఆ కారణంగా వాహన రాకపోకులకు అక్కడక్కడ అంతరాయం కలుగుతోంది. ద్విచక్ర వాహనదారులు తమ ముందున వాహనాలు సరిగా కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఉండటంతో వర్షాలు తగ్గి సాధారణ స్థితి వచ్చేంత వరకు రెండు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలను ఉదయం 6 నుండి రాత్రి 8 వరకు మాత్రమే అనుమతిస్తాంమని టిటిడి ఆంక్షలు జారీ చేసింది. కనుక భక్తులు ఈ మార్పును గమనించి టిటిడికి సహకరించాలని కోరింది. మిచౌంగ్ తుఫాన్ కారణంగా కపిలతీర్థం జలపాతంలో గంగమ్మ పరవళ్లు తొక్కుతోంది. భారీ స్థాయిలో కొండ ప్రాంతం నుంచి వరదనీరు కపిలతీర్థంలో ఉప్పొంగుతోంది. ఇలాంటి రమణీయమైన దృశ్యం చూడాలంటే ప్రతి ఏడాదిలో కార్తీక మాసం వరకు ఆగాల్సిందే. తిరుపతి సమీప ప్రాంతంలో కార్తీక మాసం లో సాధారణంగానే భారీ వర్షపాతం నమోదు అవుతాయి. ఇక తుఫాన్ కారణంగా నీటి ప్రవాహం మరింత పెరిగింది. కపిలతీర్థంలో ఉప్పొంగుతున్న జలపాతాన్ని చూసేందుకు భక్తులు., స్థానికులు ఎంతగానో ఆసక్తి చూపుతున్నారు. అక్కడి సెల్ఫీలు దిగి., బయట ప్రాంతాల్లో ఉన్న బంధుమిత్రులకు వీడియో కాల్ చేసి మరీ చూపుతున్నారు. కపిలతీర్థంలో నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. భక్తుల భద్రత దృష్ట్యా, పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు పుష్కరిణి నీటిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తుల అనుమతిని టీటీడీతాత్కాలికంగా నిలిపివేసింది.

**భక్తుల తీవ్ర ఇబ్బందులు**


తిరుమల పుణ్యక్షేత్రంలో గత వారం రోజులుగా కూస్తున్న వర్షానికి ఏడుకొండలు తడిచి ముద్దైంది. పగలు - రాత్రి తేడా లేకుండా ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండడంతో భక్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దింతో తిరుమలకు వచ్చిన భక్తులకు ఓవైపు వర్షంతో పాటుగా మరోవైపు చలి ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. వర్ష ప్రభావంతో శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. దర్శనానికి వెళ్లే సమయంలోనూ తిరిగి గదులకు వెళ్లే సమయంలో ఇబ్బందులు తప్పడం లేదు.తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో కాజ్‌వేల పై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.. ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించింది. కాజ్‌వేలపై నుంచి నీరు ప్రవహిస్తుండడంతో తొట్టంబేడు మండలంలోని బోనుపల్లి, అంజూరు, సూరమాల, కంచనపల్లి, గుండిపేడు,కాళంగి, రంగయ్యగుంట, ఆదవరం వంటి పలు గ్రామాలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాల్లో పంటపొలాల్లో నీరు చేరడంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు అధికారులు.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రామిసింగ్ గా షారుఖ్ "డంకి" ట్రైలర్.!




బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన రెండు చిత్రాలు ఈ ఏడాదిలో బ్యాక్ టు బ్యాక్ భారీ హిట్స్ గా నిలవగా ఈ ఏడాదిలో తన మూడో సినిమాని అయితే షారుఖ్ రిలీజ్ చేయడానికి సిద్ధం అయ్యాడు. మరి ఆ చిత్రమే బాలీవుడ్ టాప్ దర్శకుడు రాజ్ కుమార్ హిరానీతో ప్లాన్ చేసిన అవైటెడ్ చిత్రం "డంకి". మరి మొదటి నుంచి మంచి బజ్ ఉన్న ఈ చిత్రాన్ని మంచి ఫన్ ప్రోమోస్ పాటలతో ప్రమోట్ చేస్తూ వచ్చిన మేకర్స్ ఇప్పుడు సినిమా ట్రైలర్ ని అయితే రిలీజ్ చేశారు. మరి ఈ ట్రైలర్ మాత్రం ప్రామిసింగ్ గానే ఉందని చెప్పాలి. షారుఖ్ తన గ్యాంగ్ తో కలిసి ఇండియా నుంచి లండన్ వెళ్లాలని ప్లాన్ చేసుకుంటారు. మరి ఈ క్రమంలో వారు వెళ్ళడానికి ఎలా ప్రిపేర్ అయ్యారు వారికీ ఖచ్చితమైన ఇంగ్లీష్ రాదు అని వారిని రిజెక్ట్ చేయడం అలాగే ఎన్నో ఏళ్ల కితం భారత్ లోకి అడుగు పెట్టినపుడు తెల్లవాళ్ళని వాళ్లకి హిందీ వచ్చా మనం అడిగామా అని లాంటివి హిరానీ మార్క్ ని చూపిస్తున్నాయి. అలాగే వారు బోర్డర్ దాటే సమయంలో ఎదుర్కొన్న సవాళ్లు లాంటివి డీసెంట్ యాక్షన్ ని కూడా హిరానీ ప్రెజెంట్ చేశారు. అలాగే షారుఖ్ లో మూడు డిఫరెంట్ షేడ్ లుక్స్ లో కూడా కనిపించడం, వీటితో అయితే సినిమా మంచి ఎంటర్టైనింగ్ గానే ఉండేలా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రాజ్ కుమార్ హిరానీ గౌరి ఖాన్ లు నిర్మాణం వహించగా ప్రపంచ వ్యాప్తంగా మేకర్స్ ఈ డిసెంబర్ 21న సినిమాని రిలీజ్ చేస్తున్నారు.

# "అనిమల్"..ఆమెకి మరింత పెరిగిన క్రేజ్.!



ప్రస్తుతం బాలీవుడ్ సినిమా దగ్గర వినిపిస్తున్న మరో చిత్రం పేరు "అనిమల్". మరి ఎన్నో అంచనాలు నడుమ రిలీజ్ అయ్యిన ఈ చిత్రంలో బాలీవుడ్ సూపర్ స్టార్ రణబీర్ కపూర్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా నటించగా మన టాలీవుడ్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో రష్మికతో పాటుగా మరో యంగ్ నటి కూడా ఆడియెన్స్ దృష్టిని ఆకర్షించింది. మరి ఆమెనే నటి త్రిప్తి దిమ్రి. అయితే ఈ సినిమా తర్వాత మాత్రం ఈమెకి భారీగా క్రేజ్ పెరిగినట్టు తెలుస్తుంది. సోషల్ మీడియాలో కూడా ఆమె కోసం చాలా మాట్లాడుతూ ఉండగా ఆమెకి తన సోషల్ మీడియాలో కూడా సాలిడ్ లెవెల్లో క్రేజ్ పెరిగింది. సినిమా రిలీజ్ కి ముందు వరకు కూడా 6 లక్షల మేర ఆమెకి ఫాలోవర్స్ ఉంటే ఈ సినిమా తర్వాత ఇప్పుడు ఆమె కౌంట్ 1.5 మిలియన్ కి చేరుకుంది. దీనితో ఇపుడు ఆమె మంచి హాట్ టాపిక్ గా మారింది అని చెప్పాలి.

# పాన్ ఇండియా హీరోతో సాయి పల్లవి..



మంచి నటిగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న సాయి పల్లవి ఎలాంటి పాత్ర చేసిన కూడా సినిమాలో దాదాపు హీరోలను డామినేట్ చేసే విధంగా కనిపిస్తూ ఉంటుంది. ఇక ఆమె సౌత్ ఇండస్ట్రీలో మొదట్లో అయితే వరుస సక్సెస్ లతో చాలా బిజీగా కనిపించింది. కానీ ఇప్పుడు మాత్రం చేతిలో పెద్దగా సినిమాలు ఏమీ లేవు. కానీ సాయి పల్లవి మాత్రం ఎంత పెద్ద ఆఫర్ వచ్చినా కూడా అందులో చేసే క్యారెక్టర్ తనకు నచ్చితేనే గ్రీన్ సిగ్నల్ అయితే ఇస్తోంది. అంతే కాకుండా రెమ్యునరేషన్ విషయంలో కూడా అసలు ఏమాత్రం తొందరపడకుండా మంచి కంటెంట్ ఉన్న కథలను సెలెక్ట్ చేసుకోవాలని ఆలోచిస్తుంది. ఇక ప్రస్తుతం అయితే సౌత్ ఇండస్ట్రీలో ఆమెకు మరొక బిగ్ ఆఫర్ వచ్చినట్లుగా కొత్త తరహా గాసిప్ వైరల్ గా మారింది. ఆ స్టార్ హీరో మరెవరో కాదు కేజీఎఫ్ తో ప్రకంపనలు సృష్టించిన యష్ అనే తెలుస్తోంది. అతని 19వ సినిమా విషయంలో చాలా టైం అయితే తీసుకున్నాడు. లేడీ డైరెక్టర్ తో గీతు మోహన్ దాస్ వర్క్ చేయబోతున్న ఆ ప్రాజెక్టుపై డిసెంబర్ 8వ తేదీన అధికారికంగా అప్డేట్ ఇవ్వబోతున్నారు. ఆ సినిమాపై ఇటీవల యష్ కూడా ఒక అప్డేట్ అయితే ఇచ్చాడు. సోషల్ మీడియాలో కూడా లోడింగ్ అంటూ హింట్ ఇవ్వడంతో త్వరలోనే ఆ సినిమా మొదలు కాబోతోంది అని అందరికీ క్లారిటీ వచ్చేసింది. ఇక ఈ సినిమాలో సాయి పల్లవి యష్ కు జోడిగా కనిపించబోతున్నట్లుగా కొత్త తరహా వార్తలు వస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియదు కానీ నిజంగా సాయి పల్లవికి ఈ అవకాశం వస్తే ఆమె రేంజ్ మరో లెవల్ కు పెరిగినట్టే. ఇక సినిమా సక్సెస్ అయితే అమ్మడికే అంతకుమించి అనే అవకాశాలు ఉంటాయి. ఇక నిజంగా సాయి పల్లవి ఇందులో నటిస్తుందో లేదో తెలియాలి అంటే మరో రెండు రోజులు ఆగాల్సిందే.

# బిగ్ బాస్ 7 : రెండు వారాల ఓటింగ్.. టైటిల్ ఛాన్స్ ఎవరికి..?




బిగ్ బాస్ సీజన్ 7 ఉల్టా పుల్టా లో భాగంగా రెండు వారాలు టైటిల్ ఓటింగ్ అవకాశం ఇచ్చారు బిగ్ బాస్ నిర్వాహకులు. ఇదివరకు జరిగిన ఆరు సీజన్లలో కేవలం లాస్ట్ వీక్ మాత్రమే టైటిల్ ఎవరికి ఇవ్వాలన్నది ఓటింగ్ చేస్తారు. కానీ ఈసారి కొత్తగా రెండు వారాలు ఓటింగ్ కి అవకాశం ఇచ్చారు. ఇప్పటికే ఫైనల్ పాస్ గెలుచుకుని ఫైనల్ వీక్ కి వెళ్లాడు అర్జున్. ఇక మిగిలిన నలుగురు ఎవరన్నది తెలియాల్సి ఉంది. ఇప్పటికే టాప్ 3 లో ఉన్న వారికి పోటీగా చివర ఇద్దరు కూడా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి టాప్ 3 గా పల్లవి ప్రశాంత్, శివాజీ, అమర్ దీప్ ఉన్నారు. శివాజీ విన్నర్ కావడానికి కూడా ఛాన్సులు ఉన్నాయని తెలుస్తుంది. రెండు వారాల ఓటింగ్ అవకాశం ఇస్తున్నారు కాబట్టి బుల్లితెర ఆడియన్స్ ఏమైనా అమర్ ని గెలిపించాలని ఓట్స్ వేస్తే అతను కూడా టైటిల్ రేసులో ఉండే అవకాశం ఉంది. నిజమైతే జాక్ పాట్ ఏది ఏమైనా శివాజీ, పల్లవి ప్రశాంత్, అమర్ దీప్ వీరి ముగ్గురిలోనే టైటిల్ విన్నర్ ఉంటారని తెలుస్తుండగా రెండు వారాల ఓటింగ్ వల్ల అర్జున్ ఇంకా మరో టాప్ 5 కంటెస్టెంట్ కి టైటిల్ కి వెళ్లే అవకాశం ఉంటుందని చెప్పొచ్చు. ఏది ఏమైనా బిగ్ బాస్ సీజన్ 7 ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయడంలో సక్సెస్ అయ్యింది. మరో రెండు వారాలు మాత్రమే ఉన్న ఈ సీజన్ చివరి నామినేషన్ ప్రక్రియ సోమవారం జరిగింది. ఈ క్రమంలో నామినేషన్స్ లో అర్జున్ తప్ప మిగతా హౌస్ మెట్స్ అంతా ఉన్నారు. వారిలో ఈ వారం ఎవరు ఇంటి నుంచి బయటకు వెళ్తారు. ఎవరు టాప్ 5 లో నిలుస్తారన్నది చూడాలి. అర్జున్ తో పాటుగా టాప్ 5లో శివాజీ, అమర్ దీప్, పల్లవి ప్రశాంత్ కన్ ఫర్మ్ కాగా యావర్, ప్రియాంక, శోభా శెట్టిలలో ఒకరికి ఆ ఛాన్స్ ఉంటుందని తెలుస్తుంది. సీజన్ 7 ఫైనల్ ఎపిసోడ్ భారీగా ప్లానింగ్ లో ఉన్నారు మేకర్స్. బిగ్ బాస్ సీజన్ 7 ఫైనల్ ఓటింగ్ రెండు వారాలు ఉంచడం పట్ల మరో వెర్షన్ ఏంటంటే కామన్ మ్యాన్ గా వచ్చిన పల్లవి ప్రశాంత్ టైటిల్ రేసులో ఉన్నాడు. శివాజీ కన్నా అతనికే ఎక్కువ ఓట్స్ పడుతున్నాయి. రెండు వారాల్లో అతన్ని దాటేలా ఓటింగ్ పడే అవకాశం ఉంటుంది. అందుకే బిగ్ బాస్ టీం ఇలా ప్లాన్ చేసిందని కొందరు అంటున్నారు.

# రవీనా కూతురుతో అక్షయ్ కూతురి పోలిక?



అక్షయ్ కుమార్ కూతురు నితారాపై నెటిజనుల వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. నితారా ఇప్పుడు బాగా ఎదిగేసింది.. రవీనా కూతురు రాషా కంటే ముద్దుగా ఉందని నెటిజనులు ప్రశంసిస్తున్నారు. తాజా వీడియో నుంచి ఫోటోలు వైరల్ అయ్యాక అభిమానులు ట్వింకిల్ ఖన్నా కు డోపెల్గ్యాంగర్ అని కూడా పోల్చి చెప్పారు. తాజా వీడియోలో రవీనా కుమార్తె రాషా కంటే ముద్దుగా ఉందనినెటిజనులు వ్యాఖ్యానిస్తున్నారు. అక్షయ్ కుమార్ కూతురు నితారా పెద్దగా, అందంగా తయారైందని పొగిడేస్తున్నారు. ముఖ్యంగా అక్షయ్ మాజీ ప్రేయసి రవీనాటాండన్ కుమార్తె రాషా తో నితారాను పోల్చడం చర్చకు వచ్చింది. రాషా తొందర్లోనే కథానాయికగా పరిచయం కానుండగా ఇప్పుడు ఖిలాడీ డాటర్ గురించి చర్చ ఆసక్తిని కలిగిస్తోంది. త్రివిక్రమ్ గారు వింటున్నారా... నాని కామెంట్స్ ట్వింకిల్ ఖన్నా 90వ దశకంలో అందం ప్రతిభతో మెప్పించిన ప్రముఖ నటి. బాలీవుడ్ సూపర్ స్టార్ రాజేష్ ఖన్నా.. నటి డింపుల్ కపాడియాల కుమార్తె. తర్వాత సినిమాలకు గుడ్‌బై చెప్పి బాలీవుడ్ స్టార్ హీరో ఖిలాడీ కుమార్ (అక్షయ్ కుమార్)ని పెళ్లి చేసుకుంది. వీరికి ఇద్దరు పిల్లలు.. కుమారుడు ఆరవ్ కుమార్ .. కుమార్తె నితారా ఉన్నారు. అక్షయ్ పిల్లలు ఇప్పుడు పెద్దవారు అయిపోయారు. ఇటీవల ట్వింకిల్ ఖన్నా తన కుమార్తె నితారాతో కలిసి విమానాశ్రయంలో కనిపించింది. అక్షయ్ కుమార్ తరచుగా తన కుమార్తె నితారాను కెమెరాలకు దూరంగా ఉంచడం కనిపిస్తుంది. కానీ ఇటీవల నితారా కెమెరావెన్ల ముందుకు వచ్చినప్పుడు కళ్ళు తిప్పుకోలేనంత అందంగా కనిపించిందని పాపులర్ బాలీవుడ్ స్టిల్ ఫోటోగ్రాఫర్ తన సోషల్ మీడియాలో ప్రస్థావించారు. నితారా వేగంగా ఎదిగేస్తోంది. ఇదే విషయాన్ని ఖిలాడీ అక్కీ ఇటీవల నితార బర్త్ డే సందర్భంగా ప్రస్థావించారు కూడా. "కూతుళ్లు ఎందుకు అంత వేగంగా పెరుగుతారో నాకు అర్థం కాలేదు" అని అక్కీ అన్నారు. అతడు మాట్లాడుతూ–"అడుగులు వేయడానికి నా చేతిని పట్టుకునే నా చిన్న పాప త్వరలో ఒక యువతి అవుతుంది. ప్రపంచం మొత్తాన్ని జయిస్తుంది. నితారా సృజనాత్మక మనస్సు గురించి నేను చాలా గర్వపడుతున్నాను.

ఇతర పిల్లలు డిస్నీల్యాండ్‌నినం దర్శించాలనుకుంటున్నారు. కానీ నువ్వు ఒక డిస్నీ ల్యాండ్ నే సృష్టించాలనుకుంటున్నావు. నీ రెక్కలను విప్పు. నేను మీ అమ్మ ఎల్లప్పుడూ వాటి క్రింద గాలిగా ఉండటానికి ప్రయత్నిస్తాము" అంటూ అక్కీ ఎమోషనల్ అయ్యారు. దీనిని బట్టి అక్షయ్ కుమార్తె పెరిగి పెద్దదైపోయింది. ఇకపై క్రియేటివ్ రంగంలో తన సృజనాత్మకతను చూపించనుంది. ఇటీవల ట్వింకిల్ ఖన్నా తన కుమార్తె నితారాతో విమానాశ్రయంలో కనిపించిన వీడియో వైరల్ భయాని పేజీలో కనిపించింది. నితారా ముఖాన్ని ఈ వీడియోలో స్పష్టంగా చూడవచ్చు. వీడియోలో జుట్టును సరిచేసుకుంటూ నితారా చాలా క్యూట్‌గా కనిపిస్తోంది. ఈ వీడియో బయటకు రావడంతో అభిమానులు దానిపై స్పందించారు. "నితారా చాలా పెరిగింది... రవీనా కూతురు కంటే ముద్దుగా ఉంది'' అని రాశారు. ఇటీవల ట్వింకిల్ తన కొత్త పుస్తకం వెల్‌కమ్ టు ప్యారడైజ్ వార్తల్లో నిలిచింది.



# చెన్నై వరద బాధితులకు సూర్య బ్రదర్స్ ఆర్థిక సాయం.!



మన టాలీవుడ్ లో మంచి క్రేజ్ ఉన్న కోలీవుడ్ స్టార్ హీరోస్ లో సూర్య అలాగే తన తమ్ముడు కార్తీలు కూడా ఒకరు. మరి ఈ ఇద్దరి చిత్రాలకి తెలుగులో కూడా మంచి మార్కెట్ ఉండగా తమ నెక్స్ట్ సినిమాల కోసం ఆడియెన్స్ ఎదురు చూస్తున్నారు. అయితే తాజాగా తమిళనాట భారీ వర్షాలతో అక్కడ అనేక ప్రాంతాలు నీటి ఎద్దడి పెరిగిపోవడం మూలాన వరదల్లో మునిగిపోయాయి. దీనితో వారి కోసం ఇప్పుడు సూర్య బ్రదర్స్ ముందుకొచ్చినట్టుగా తెలుస్తుంది. ఆ బాధితుల కోసం సూర్య మరియు కార్తీ లు 10 లక్షలు రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించినట్టుగా తెలుస్తుంది. దీనితో వారి ఉదారత మరోసారి చాటుకున్నారని చెప్పాలి. ఇక సూర్య ఇప్పుడు తన భారీ చిత్రం "కంగువ" లో బిజీగా ఉండగా కార్తీ రీసెంట్ గానే "జపాన్" అనే చిత్రంతో తెలుగు తమిళ ఆడియెన్స్ ని పలకరించాడు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.